తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

10 జనవరి 2025

సంపుటి : 204

సంచిక : 207

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

- క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో
- 15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా

న్యూఢిల్లీతరంగాలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్

-మిగతా 3 లో



## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

### ముగ్గురు నక్సల్స్ హతం

ఛత్తీస్‌గఢ్,

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్లకు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం

-మిగతా 3 లో



## 13 నుంచి సీఎం రేవంత్ విదేశీ పర్యటన

- అనుమతించిన ఏసీబీ కోర్టు

హైదరాబాద్,తరంగాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన

-మిగతా 3 లో



## తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు ముర్ము, మోడీల సంతాపం

న్యూఢిల్లీ,

బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణించారని తెలిసి బాధపడ్డాను.

-మిగతా 3 లో

# ముగ్గురు ఆఫీసర్లు 35 ప్రశ్నలు



### రేవంత్ ప్రశ్నలనే ఏసీబి అడిగిందన్న కేటీఆర్

- ఫార్ములా కేసులో ముగిసిన కేటీఆర్ విచారణ
- ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు
- నిధుల మళ్లింపుపై ముగ్గురు అధికారుల ఆరా
- విచారణ సమయంలో హాజరైన అడ్వకేట్ రామచంద్రరావు
- పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యా



హైదరాబాద్,తరంగాలు

ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కాగా..దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగింసింది. ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేం దుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం

-మిగతా 3 లో



## హైడ్రా పేదల జోలికెళ్లదు


- ఆ పేరు చెప్పి భయపెట్టేందుకు ప్రయత్నిస్తే నమ్మొద్దు
- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
-తుర్కయంజాల్ చెరువు పరిశీలన

తుర్కయంజాల్

హైడ్రా పేదల జోలికెళ్లదని, కొందరు కావాలని హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఎవరైనా హైడ్రా పేరు చెప్పి భయపట్టేందుకు ప్రయత్నిస్తే నమ్మొద్దన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ చెరువును హైడ్రా కమిషనర్ పరిశీలించారు. చెరువు తూములు మూసేసి అలుగు పెంచడంతో చెరువు పైభాగంలో పంటపొలాలు, ఇండ్లు నీట

-మిగతా 3 లో

## తిరుపతి ఘటనపై చంద్రబాబు సీరియస్




- అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం
- కొత్త ప్రదేశం ఎంపిక చేస్తే జాగ్రత్తలు తీసుకోరా
- అంబులెన్స్ ఆలస్యంపైనా అధికారులపై అసహనం
- బాధ్యతలు తీసుకున్నప్పుడు సక్రమంగా నెరవేర్చరా
- బైరాగిగడ్డ ఘటనా స్థలిని పరిశీలించిన చంద్రబాబు
- అధికారుల అలసత్వంపై తీవ్ర ఆగ్రహం

తిరుపతి,తరంగాలు

తిరుపతి తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని వదిలే సమస్యే లేదని హెచ్చరించారు. టీటీడీ అధికారులపైనా సీఎం సీరియస్ అయ్యారు. ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొత్త ప్రదేశంలో పంపిణీకి సిద్ధమైనప్పుడు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పలువురు అధికారులు సీఎంకి

-మిగతా 3 లో



## అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

- -బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్
- -సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం
- -రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్,తరంగాలు

'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో

-మిగతా 3 లో

# డాకూ మహరాజ్ ప్రీ ఈవెంట్ రద్దు

**తిరుపతి ఘటన నేపథ్యంలో నిర్ణయం**




**అనంతపురం,తరంగాలు**

అనంతపురం వేదికగా శుక్రవారం జరగాల్సిన 'డాకు మహారాజ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను రద్దు చేశారు. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రానున్న చిత్రమే 'డాకు మహారాజ్'. సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో అనంతపురంలో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించాలని టీమ్ భావించింది. ఆ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా బాలకృష్ణ అల్లుడు నారా లోకేశ్ వస్తున్నట్లు కూడా తెలిపింది. అయితే తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో దీన్ని రద్దు చేస్తున్నట్లు నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. 'తిరుపతిలో జరిగిన ఘటనకు మా చిత్రబృందమంతా ఎంతో బాధ పడుతోంది. పవిత్ర స్థలంలో ఇలాంటి ఘటన జరగడం హృదయ విదారకంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను జరపడం సరికాదని భావిస్తున్నాం. బాధాతప్త హృదయంతో, భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని అత్యంత గౌరవంతో నేడు జరగాల్సిన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నాం. ఈ కష్ట సమయంలో మీ అందరి మద్దతు ఉంటుందని ఆశిస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది. తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో భక్తులు మరణించిన విషయం తెలిసిందే. తిరుపతి ఘటనపై బాలకృష్ణ స్పందించారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అలా అయితే ఇండియా కూటమి ముగించండి

**- ఒమర్ అబ్దుల్లా**



**న్యూఢిల్లీ,తరంగాలు**

జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే అయితే 'ఇండియా' కూటమి పొత్తును ముగించాలని సూచించారు. ఆ కూటమికి నాయకత్వం, ఎజెండా వంటివి ఏమీ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. 'ఇండియా' కూటమిలో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడంపై గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఒమర్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. 'దీని గురించి నేను ఏమీ చెప్పలేను. ఎందుకంటే ఢిల్లీ ఎన్నికలతో మాకు సంబంధం లేదు. ఆప్, కాంగ్రెస్, క్షేత్రస్థాయిలో ఉన్న ఇతర పార్టీలు బీజేపీని ఎలా ఎదుర్కోవాలో నిర్ణయించుకోవాలి' అని అన్నారు. కాగా తనకు తెలిసినంత వరకు 'ఇండియా' బ్లాక్‌కు ఎలాంటి కాలపరిమితి లేదని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు కూటమి సమావేశాన్ని నిర్వహించడం లేదని చెప్పారు. దీంతో కూటమి నాయకత్వం, ఎజెండా, ఉనికి గురించి తనకు స్పష్టత లేదని అన్నారు. 'అది (ఇండియా బ్లాక్) కేవలం పార్లమెంట్ ఎన్నికల కోసమే అయితే వారు కూటమిని ముగించాలి' అని సూచించారు.

# నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం



**నల్లగొండ, తరంగాలు**

నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకొని పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే..మునుగోడు మండల కేంద్రంలో దొంగలు హడలెత్తించారు. వరుసగా ఐదు చోట్ల చోరీకి పాల్పడ్డారు. దుండగులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడ్డారు. మండల కేంద్రానికి చెందిన నాగరాజు స్వీట్ హౌస్‌లో రూ.70,000 నగదు, వారి ఇంట్లోనే 12 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. వడ్డెర గూడెంకు చెందిన ముద్దంగుల నర్సింహా ఇంట్లో రెండు లక్షల యాభై వేల నగదు అపహరించినట్లు సమాచారం. ఇదే గ్రామానికి చెందిన రాసమల్ల శ్రీరాములుకు చెందిన బైక్ అపహరణకు గురైంది. మునుగోడు లోని వెనిగల పురుషోత్తమ్ ఇంట్లో రూ.60,000 నగదు, అరకిలో వెండి ఎత్తుకెళ్లారు. ఫారెస్ట్ ఆఫీస్‌లో సైతం దొంగతనం జరుగడం విశేషం. కాగా, వరుస దొంగతనాలతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతు న్నారు. నిందితులను త్వరగా పట్టుకొని రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో ఆ ప్రక్రియ మళ్లీ వాయిదా

**న్యూఢిల్లీ,తరంగాలు**



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదాపడింది. ఇస్రో ఇటీవల రీషెడ్యూల్ చేసిన ప్రణాళిక ప్రకారం.. ఈ ప్రక్రియ ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఉపగ్రహాల మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అనుసంధాన ప్రక్రియను మరోసారి వాయిదా వేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 500 నుంచి 225 మీటర్లకు తగ్గించేందుకు ఓ ప్రయోగం నిర్వహించింది. అయినా రెండు శాటిలైట్స్ మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో మరోసారి స్పేడెక్స్ డాకింగ్‌ను వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇస్రో తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం రెండు ఉపగ్రహాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. అయితే ఈ డాకింగ్?ప్రక్రియ రీషెడ్యూల్ తేదీని మాత్రం ప్రకటించలేదు. మొదట స్పేడెక్స్ మిషన్‌లో డాకింగ్ ప్రక్రియను జనవరి 7న నిర్వహించేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే మిషన్‌లో కొన్ని సాంకేతిక అవరోధాలు తలెత్తడంతో జనవరి 9వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. ఇవాళ కూడా డాకింగ్ సాధ్యపడకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. కాగా ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది.

# మోహన్‌బాబుకు సుప్రీంలో ఊరట

**బెయిల్ విచారణ ముగిసేవరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం**

**హైదరాబాద్,తరంగాలు**



సినీనటుడు, దర్శక, నిర్మాత మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముందస్తు బెయిల్ పై విచారణ జరుగుతోందని, ఆ విచారణ ముగిసేంతవరకు మోహన్‌బాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసుపై ముందస్తు బెయిల్ మంజూరుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్‌పై విచారణ పూర్తయ్యే వరకు ఆయనను అరెస్టు చేయవద్దంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మోహన్ బాబు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జర్నలిస్ట్ పై దాడి కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ మెహన్ బాబు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తన వయసు 78 ఏళ్లని, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని అందుచేత తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టు నుంచి తనకు సానుకూల తీర్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అనుకున్నట్టుగానే గురువారం విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఈ మేరకు తీర్పు

# ముగ్గురు ఐఏఎస్‌ల బదిలీ

**-% ఉత్తర్వులు జారీ సీఎస్ శాంతికుమారి**




**హైదరాబాద్తరంగాలు**

రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డాక్టర్ యోగితా రాణాను విద్యాశాఖ కార్యదర్శిగా, మైన్స్ అండ్ జియాలజీ కార్యదర్శి కె. సురెంద్ర మోహన్‌ను రవాణాశాఖ కమిషనర్‌గా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్‌కు మైన్స్ అండ్ జియాలజీ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పరిపాలనా విధానంలో భాగంగానే ఈ బదిలీలు చేశామని ఉత్తర్వులో పేర్కొన్నారు.

# నేడు రాజస్థాన్‌కు మంత్రి సీతక్క

**- చింతన్ శివీర్‌లో శనివారం ప్రసంగం**

**తరంగాలు-హైదరాబాద్**



రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) రాజస్థాన్‌లోని ఉదరుపూర్‌కు వెళ్లనున్నారు. అక్కడ శనివారం జరిగే చింతన్ శివీర్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, అంగన్వాడీ పోషన్ 2.0పై అందులో చర్చ జరుగనున్నది. తెలంగాణలో మహిళా, శిశు సంక్షేమం కోసం ప్రత్యేకంగా అమలవుతున్న పథకాలు, కేంద్రం నుంచి ఆశిస్తున్న సహకారం, తదితర అంశాలపై సీతక్క ప్రసంగించనున్నారు.

# జిహెచ్ఎంసి వద్ద కంట్రాక్టర్ల మెరుపు ధర్నా

**-బకాయిల చెల్లింపు కోసం డిమాండ్**
**-పెట్రోల్ పోసుకుని కొందరు ఆత్మహత్యాయత్నం**
**-కంట్రాక్టర్లతో చర్చించిన కమిషనర్ ఇలంబర్తి**



**హైదరాబాద్ తరంగాలు**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం ఉదయం కాంట్రాక్టర్లంతా ధర్నాకు దిగారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే తమకు రావాల్సిన బకాయలు రూ. 1100 కోట్లు చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో ఓ కాంట్రాక్టర్.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పూనుకొన్నాడు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు.. అతడి ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కాంట్రాక్టర్లు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏడాదిగా బిల్లులు చెల్లించడం లేదని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఇంతలోనే ఉన్నట్టుండి ఇద్దరు కాంట్రాక్టర్లు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. తోటి కాంట్రాక్టర్లు వారిని అడ్డుకుని పెట్రోల్ బాటిళ్లను లాగేసుకున్నారు. అప్రమత్తమైన జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లను చర్చలకు పిలిచారు. పెండింగ్ బిల్లులపై కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కాంట్రాక్టర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ముగ్గురు ఆఫీసర్లు 35 ప్రశ్నలు

(మొదటి తరువాయి)

తీసుకొచ్చారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించ డానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరిగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్‌ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్-న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు. ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పూర్తి స్థాయిలో ఏసీబీ విచారణకు సహకరించా. నాకున్న అవగాహన మేరకు ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా. విచారణకు ఎప్పుడు పిలిచినా, ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సహకరిస్తానని చెప్పా. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు. ఇది ఒక చెత్త కేసు. రాజకీయ ఒత్తిడితో మీరు ఏం చేస్తున్నారో కూడా మీకే తెలియడంలేదు, పూర్తిగా అసంబద్ధమైన కేసు అని అధికారులకు చెప్పాను. నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారు.. కొత్తగా అడిగిందేమీ లేదు. పైసలు పంపాను అని నేనే చెబుతున్నాను.. డబ్బులు వచ్చాయని వాళ్ళు చెబుతున్నారు. ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని అడిగా' అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్‌కుమార్ అభ్యంతరం తెలిపారు. మీడియాతో మాట్లాడితే భయమెందుకని కేటీఆర్.. డీసీపీని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ మీడియా సమావేశం పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులను పోలీసులు తోసేయడంతో... కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, రేవంత్ చెప్పిన ప్రశ్నలనే అధికారులు అడిగారని కేటీఆర్ అన్నారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

# తిరుపతి ఘటనపై చంద్రబాబు సీరియస్

(మొదటి తరువాయి)

సమాధానం చెప్పారు. డిఎస్పీ వల్లే ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. భక్తులు మొదట ప్రశాంతంగానే ఉన్నారని.. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా డిఎస్పీ గేటు తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు సమధానమిచ్చారు. అనంతరం సీఎం బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళ్లారు. వాళ్ళు ఎవరో పెట్టారని మీరు కూడా అదే ఫార్ములాను పాటించడమేంటని సీఎం ఫైర్ అయ్యారు. 'ఘటన జరకముందు చేస్తే అడ్మినిస్ట్రేషన్ జరిగాక చేస్తే గుడ్ అడ్మినిస్ట్రేషన్ ఎలా అవుతుంది? టెక్నాలజీని వాడుకుని టికెట్లు ఇవ్వడం తెలియదా? జేఈవోగా మీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా? భక్తుల రద్దీనీ దృష్టిలో పెట్టుకుని టికెట్లు ఇవ్వాలని తెలియదా? భక్తుల నుంచి ఫిర్యాదు వస్తే మీరేం చేశారు? ఘటన తరువాత మీరు చేసింది ఏంటి? కనీసం వాట్సాప్ గ్రూప్ ద్వారా మీ సిబ్బంది అదేశాలు ఇవ్వలేరా?' అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి తిరుపతి వచ్చారు. నగరంలోని బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరఫున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. 'భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు? ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి. తమాషా అనుకోవద్దు' అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబులెన్స్‌ల లభ్యత గురించి సీఎం ఆరా తీశారు. బైరాగిపట్టెడలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన.. కలెక్టర్, ఎస్పీపై, అలాగే టీటీడీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు కేటాయించిన పోలీసు అధికారికి ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని అడిగారు. ఇది క్షమించాల్సిన తప్పు కాదన్నారు. టికెట్లు పంపిణీ కేంద్రంలో తొక్కిసలాటల నియంత్రణకు ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. ఇంతమంది అధికార యంత్రాంగం ఉండి టికెట్ల పంపిణీ ఎందుకు సవ్యంగా చేయలేకపోయారు?.. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఎన్ని టికెట్లు జారీ చేశారు... ఘటనా స్థలానికి అంబులెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందంటూ వరుసగా సీఎం ప్రశ్నలు సంధించారు. భక్తుల

రద్దీ పెరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని.. పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోవాలని హెచ్చరించారు. బాధ్యత తీసుకున్నవారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పరిమితికి మించి భక్తులను లోపలికి ఎందుకు పంపించారని అడిగారు. భక్తులను బయటకు వదిలేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి కదా అంటూ చంద్రబాబు ఫైర్ అయ్యారు. ఈ కేంద్రం వద్ద ఎందుకు ఫెయిల్యూర్ అయ్యారు. భక్తులను ఉంచేందుకు కొత్త ప్లేస్ ఎంపిక చేసుకున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా. ఇక్కడ నియమించిన పోలీస్ ఆఫీసర్‌కు జాగ్రత్తలు చెప్పారా. ఆ గేటు తీస్తే తొక్కిసలాట జరుగుతుందని ఎందుకు ఊహించలేదు' అంటూ కలెక్టర్‌పై చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వెంట మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

(మొదటి తరువాయి)

రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర



ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్‌ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

## సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

(మొదటి తరువాయి)

పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ సుప్రీం కోర్టు సీజేఐ నిరాకరించారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన వెంటనే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే దాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదంటూ 15 విచారణ జరుపుతామంటూ ఆరోజు లిస్ట్ చేశారు. అయితే ఈరోజు కేటీఆర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాసనం ముందు హాజరై.. ఇది చాలా సున్నితమైన అంశమని.. కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నందున్న ఈరోజు లేదా రేపు విచారణ జరపాలని కేటీఆర్ న్యాయవాదు కోరారు. అయితే ఇది అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ ఈనెల 15న విచారణకు లిస్ట్ చేసినందున ఇక ఆరోజే విచారస్తామని సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

## 13 నుంచి సీఎం రేవంత్ విదేశీ పర్యటన

(మొదటి తరువాయి)

పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం.. జులై 6లోగా పాస్‌పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

## తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

(మొదటి తరువాయి)

మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్‌లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో ప్రధానమంత్రి కార్యాలయం ఇలా పేర్కొంది. 'ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది.' అని పేర్కొన్నారు. తిరుమల కొండలపై వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం బుధవారం రాత్రి వందలాది మంది భక్తులు పోటీ పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.

## హైడ్రా పేదల జోలికెళ్లదు

(మొదటి తరువాయి)

మునుగుతున్నాయని స్థానికులు ఈ నెల 6న హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమిషనర్ నేరుగా క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. తుర్కయంజాల్ చెరువు ఎఫ్‌టీఎల్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించామని కమిషనర్ తెలిపారు. ఇరిగేషన్ ఇంజినీర్లు, రెవెన్యూ అధికారులతో చర్చిస్తామన్నారు. అంతేకాకుండా ఐఐటీ, బిట్స్ పిలాని, జేఎన్‌టీయూ విద్యాలయాల ఇంజినీరింగ్ నిపుణులతో కూడా అధ్యయనం చేయిస్తామని తెలిపారు. ఎన్‌ఆర్‌ఎస్‌సీ ఇమేజీలు, గ్రామాలకు చెందిన మ్యాప్స్‌తో పరిశీలించి రెండు మూడు నెలల్లో శాస్త్రీయ పద్ధతుల్లో చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తామన్నారు. నగరంలో కొన్ని చెరువులు మాయమైతే, మరికొన్ని చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధి పెరుగుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వాటిని పరిశీలించి నిష్పక్షపాతంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. చెరువులోకి మురుగు నీరు వచ్చి చేరుతోందని, ఆ నీరు కిందకు పోవడం లేదని తుర్కయంజాల్ చెరువుపై భాగంలో ఉన్న ఆదిత్య నగర్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. స్థానికంగా పరిశీలించిన కమిషనర్ ఆదిత్య నగర్‌లో ఇంటి స్థలాలు కొన్నప్పుడు ఈ స్థలంలో నీరు నిలువలేదని తెలిపారన్నారు. చెరువుకు సంబంధించిన అన్ని వివరాలూ తెలుసుకొని శాస్త్రీయ పద్ధతిలో ఎఫ్‌టీఎల్‌ను నిర్ణయిస్తామని కమిషనర్ చెప్పారు. ఇక్కడున్న నివాసితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## సంపాదకీయం

# టిటిడి నిర్లక్ష్యానికి పరాకాష్ట !

తిరుపతిలో దారుణం జరిగింది. వైకుంఠ ఏకాదశి దర్శన టిక్కెట్ల కోసం వచ్చిన ఆరుగురు భక్తులను టిటిడి నిర్లక్ష్యం ఏకంగా వైకుంఠం చేర్చారు. వేలకోట్ల ఆదాయం..వందల్లో ఉద్యోగులు..వేలమంది పోలీసులు.. ఇంతమంది ఉన్నా కనీసం టోకెన్లు సక్రమంగా అందించడం కూడా రాని దౌర్భాగ్యం కనిపించింది. మొన్నటికి మొన్న పుష్ప సినిమా సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో ఓ మహిళ మృత చెందింది. ఆమె కుమారుడు చావుబతుకుల్లో ఆస్పత్రి బెడ్‌పై పోరాడుతున్నాడు. గతంలో ఆలయాల్లో కూడా తొక్కిసలాట ఘటలను చూశాం. ఇవన్నీ గుణపాఠాలు. ఇలాంటివి చూసినప్పుడు ఎలా ఉండకూడదో నేర్చుకోవాలి. తిరుమల లాంటి ప్రదేశాల్లో మరీ అవసరం. కానీ అలా జరగడం లేదు. సాధారణ రోజుల్లో తొక్కిసలాటలే..పర్వదినాల్లో కూడా అలాగే జరిగితే ఎలా అన్నది ఆలోచన చేయాలి. అయితే వైకుంఠ ద్వార దర్శనం కోసం ముందే టిక్కెట్లు అమ్మడం లేదా, టోకెటన్లు ఇవ్వడం అన్న దౌర్భాగ్యం ఏమిటో అర్థం కాదు. ఇంతగా ప్రచారం చేసి భక్తులను రప్పించి, సరిగా ఏర్పాట్లు చేయకుండా తొక్కిసలాటకు కారణమైన టిటిడి అధికారుల నిర్లక్ష్యం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. పోలీసుల ప్రేక్షక పాత్ర ఇక్కడ స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు కూడా అదే కనిపించింది. టిటిడి ఛైర్మన్, ఇవో, అదనపు ఇవో ఇలా అనేకమంది నెలరోజుల ముందునుంచే అనేక రకాలుగా సమీక్షలు చేశారు. అట్టహాసం ప్రకటించారు. కానీ జరగాల్సిన నష్టం జరిగింది. వైకుంఠ ఏకాదశి సర్వదర్శన టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం దారుణమైన ఘటనగానే భావించాలి. టోకెన్ల జారీకి తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో 90 కౌంటర్లు ఏర్పాటు చేయగా... బైరాగిపట్టెడ వద్ద ఈ దారుణం జరిగింది. దైవదర్శనం కోసం వచ్చే భక్తులు రెండు రోజులముందే టోకెన్లు పొందాలని నిబంధన పెట్టడమే దారుణం. అలా కాకుండా తిరుమలలో క్యూలైన్లలో వచ్చిన వారికే దర్శనం కల్పించివుంటే ఈ దారుణం జరిగివుండేది కాదు. తిరుపతిలో టోకెటనలు పొందాలనడమే దారుణం. క్యూలైన్లో ఉన్న భక్తులను ఒక్కసారిగి విడిచిపెట్టడంతో తోపులాట జరిగిందని, ఒకరినొకరు తోసుకుంటూ పోవడంతో ఈ ఘటన జరిగిందని అక్కడ ఉన్నవారు చెబుతున్నారు. సరిగా భద్రత లేదని 3, 4గురు పోలీసులు ఉన్నారని.. తొక్కిసలాట జరిగినప్పుడు 20 మంది వరకు వచ్చారని తెలిపారు. నాలుగు లైన్లలో ఉన్నవారిని ఒక్కసారి వదలడంతో ఈ సమస్య వచ్చిందని అంటున్నారు. ప్రతి ఏడాది తాము వైకుంఠ ఏకాదశికి తిరుమల వస్తామని, ఇలా జరగడం ఇది మొదటిసారని భక్తులు తెలిపారు. నిజానికి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీ చేసినా, లేకుంటే దర్శనం కోసం నేరుగా వచ్చిన వారికి మాత్రమే టోకెన్లు జారీ చేసినా ఈ దుర్ఘటన జరిగివుండేది కాదు. కానీ అలా కాకుండ రెండ్రోజుల ముందే భక్తులు వచ్చేలా చేసి, క్యూలైన్ల వద్ద పడిగాపులు కాచేలా చేయడం ఎంతవరకు సమంజసమో టిటిడి పెద్దలు చెప్పాలి. శ్రీవారిమీద భక్తితో వేలకోట్లు టిటిడికి భక్తులు చెల్లిస్తున్నా విఐపిల సేవలు తరిస్తున్నారు. వారికే దర్శనం విషయంలో పెద్దపీట వేస్తున్నారు. కొండపైనే ఏర్పాట్లు చేసి, టోకెన్లు ఇచ్చి ఉంటే ఈ తొక్కిసలాట జరిగేదికాదు. తిరుపతిలో టిక్కెట్లు ఇవ్వడంతో భక్తుల సంఖ్య పెరిగిందని దానికి తగ్గట్టుగా పోలీసు భద్రత లేదని అరథం అవుతోంది. భక్తులను క్యూలో ఒక్కసారిగి విడిచిపెట్టకూడదని.. ఒక్కొక్క క్యూలైన్ విడిచిపెడితే తొక్కిసలాట జరిగేది కాదని కూటా అంటున్నారు. ఒకటో కంపార్టుమెంట్ నుంచి వదిలితే బాగుండేదని, అలా కాకుండా 4, 5 క్యూలైన్లు విడిచిపెట్టారని దీంతో అంతా ఒకేసారి రావడంతో తోపులాట జరిగిందని భక్తులు తెలిపారు. ఒక్కసారిగా గేట్ తీసినప్పుడు భక్తులంతా తోసుకుని వచ్చారని.. తెలిపారు. పురుషులు కూడా మహిళలు, పిల్లలు ఉన్నారని చూసుకోవడం లేదని తోసుకుంటూ వచ్చారని అర్థం అవుతోంది. నిజానికి శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల విషయంలో ఆదినుంచీ టిటిడిది నిర్లక్ష్యమే. వేలమంది వస్తుంటే అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయకుండా..విఐపిలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉంటున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్నాయి. దీని కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసిందని చెబుతోంది. తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి టోకెన్లను జారీ చేయాలని టీటీడీ యంత్రాంగం తొలుత నిర్ణయించింది. అయితే... బుధవారం మధ్యాహ్నం నుంచే కేంద్రాల వద్దకు భారీగా భక్తులు తరలి రావడం మొదలైంది. రాత్రి 8 గంటలకు ఒత్తిడి మరింత పెరిగింది. క్యూలైన్లలోకి రాత్రి 9 గంటల నుంచి భక్తులను పంపించడం మొదలుపెట్టారు. దీంతో కేంద్రాల వెలుపల నిరీక్షిస్తున్న భక్తులు క్యూలైన్లలో ప్రవేశించడానికి ప్రయత్నించే క్రమంలో తొక్కిసలాటలు జరిగాయి. మరీ ముఖ్యంగా... బైరాగిపట్టెడ, విష్ణు నివాసం, ఇందిరా మైదానం కేంద్రాల వద్ద తొక్కిసలాటలు జరిగాయి. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డరు. వారిని రుయా ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఇక్కడ భక్తులను అదుపు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు కానీ, తగిన పోలీసు సిబ్బంది కానీ లేదని అర్థం అవుతోం. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో భక్తులొస్తారని తెలిసీ.. అందుకు తగ్గట్లు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని స్పష్టంగా తెలుస్తోంది. విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత లేకుండా టిటిడి అధికారులు వ్యవహరించారు. ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇకపోతే సాధారణ రోజుల్లో కూడా తిరుమలలో కంపార్టుమెంట్లలో కూచోబెట్టడం, ఒక్కసారిగా వదలడం, తోపులాట జరిగేలా చేస్తున్నారు. తిన్నగా భక్తులు స్వామిని దర్శించుకునే పరిస్థితి లేదు. తిరుమల విధానాల్లో సంస్కరణలు రావాలి. నేరుగా వచ్చే భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు ఉండాలి. ఆన్‌లైన్‌తో పాటు, ఆఫ్‌లైన్ విధానం బలపడాలి. శ్రీవాణి టిక్కెట్లు పొందిన భక్తులను కూడా క్యూలో తోసేస్తున్నారు. వారు టిక్కుట్లు పొందాక సరైన వసతి కల్పించడం లేదు. వసతి కోసంమరోచోటికి పరుగెత్తాలి. అక్కడ రాజముద్ర వేసుకున్నాక మరోచోటికి పరుగెత్తాలి. ఇలాంటి గందరగోళం లేకుండా సింగిల్ విండో విధానంలో దర్శనం, వసతి టిక్కెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. అలాగే తాజా దుర్ఘటన నేపథ్యంలో తిరుమలలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి.

# ట్రంప్ సామ్రాజ్యవాద కాంక్ష!



అమెరికా లేదా స్వేచ్ఛా ప్రపంచ రక్షణ కోసం పనామా కాలువను తిరిగి తమకు అప్పగించాలని, డెన్మార్క్‌లోని గ్రీన్‌లాండ్, కెనడాలు తమకు కావాలని, మెక్సికో గల్ఫ్ పేరును అమెరికాగా మారుస్తానని తద్వారా ఆ ప్రాంతంపై తమ ఆధిపత్యం, ప్రపంచ నాయకత్వం మరింతగా ప్రతిబింబిస్తుందని డోనాల్డ్ ట్రంప్ చెప్పాడు. మంగళవారం నాడు విలేకర్ల సమావేశంలో చెప్పిన ఈ మాటలు సామ్రాజ్యవాద కాంక్ష వెల్లడితప్ప మరొకటి కాదు. అమెరికాకు తగులుతున్న ఎదురుదెబ్బల పూర్వరంగంలో ప్రమాద ఘంటికలను గుర్తు చేసింది. స్వీయ రక్షణ సాకుతో ప్రపంచమంతటా 80దేశాల్లో 800కు పైగా చిన్నా పెద్ద మిలిటరీ కేంద్రాలను ఏర్పాటు చేసిన అమెరికా ఆ ముసుగులో ఆధిపత్యం చెలాయించటానికి పూనుకున్న పూర్వరంగంలో ఈ మాటలు ఆశ్చర్యం కలిగించటం లేదు. అంతరంగాన్ని బయటపెట్టాయి. అయితే అది ఆచరణ సాధ్యమా అంటే కాదని వేరే చెప్పనవసరం లేదు. అయినప్పటికీ ట్రంప్ ఎందుకు ఇలా మాట్లాడుతున్నట్లు? రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా పెద్దన్నగా ఉన్నప్పటికీ ఎక్కడా అది పైచేయి సాధించిన ఉదంతం లేదు. చిన్న దేశాలైన వియత్నాం నుంచి ఆఫ్ఘనిస్తాన్ వరకు ఆక్రమించి చివరకు పారిపోయి ప్రాణాలు దక్కించుకోవటాన్ని చూశాము. ఎదురు దెబ్బలు తగులుతున్న పూర్వరంగంలో అనేక దేశాలు అమెరికాను ఖాతరు చేయటం లేదు. ఆ ఉక్రోషంతో మరోసారి అమెరికాకు అగ్రస్థానం తెస్తా అనే నినాదంతో రెండోసారి అధికారానికి వచ్చిన ట్రంప్ అమెరికన్లను ఆకట్టుకొనేందుకు చూస్తున్నాడు.

కెనడా రక్షణకు తాము బిలియన్ల కొద్దీ డాలర్లను ఖర్చు చేస్తున్నామని, అక్కడి నుంచి వచ్చే దిగుమతులు తమను దెబ్బతీస్తున్నందున తమ దేశంలో ఒక రాష్ట్రంగా ఉండాలన్న ట్రంప్ ప్రతిపాదనను కెనడా ప్రధాని ట్రూడూ తిరస్కరించాడు. అందుకు ఏమాత్రం అవకాశం లేదన్నాడు. డెన్మార్క్ కూడా అదే చెప్పింది, తమ భవిష్యత్‌ను గ్రీన్‌లాండర్స్ మాత్రమే నిర్ణయించు కుంటారన్నది. ఆర్కిటిక్ ప్రాంతంలో వ్యూహాత్మకంగా కీలకంగా ఉండటమే గాక కేవలం 57వేల మంది జనాభా మాత్రమే ఉన్న ప్రపంచంలోని అతి పెద్ద దీవి గ్రీన్‌లాండ్‌పై అమెరికా కన్ను పడటానికి హైటెక్, విద్యుత్ బాటరీల తయారీకి అవసరమైన ముడిసరుకు అక్కడ పుష్కలంగా ఉండటమే కారణం. భవిష్యత్ విద్యుత్ వాహనాలదే అని తేలిపోయిన కారణంగానే ఆ ప్రాంతం మీద అమెరికా కార్పొరేట్ల కన్నుపడింది. ట్రంప్ ద్వారా తమ వాంఛను వెల్లడించాయి పైకి మాత్రం చైనా, రష్యా నౌకల రాకపోకలను తెలుసుకొనేందుకు అది తమకు మిలటరీ రీత్యా ఎంతో అవసరం అని ట్రంప్ చెప్పాడు. గ్రీన్ లాండ్ కోసం అవసరమైతే మిలిటరీ, ఆర్థిక బలాన్ని వినియోగిస్తామన్నాడు. అమెరికాలో విలీనం కావాలని గ్రీన్‌లాండర్స్ ఓటింగ్ నిర్వహించాలని కూడా చెప్పాడు. అక్కడ పెద్ద అమెరికా అంతరిక్ష కేంద్రం కూడా ఇప్పటికే ఉంది.ట్రంప్ ప్రకటనకు ముందు అతగాడి కుమారుడు ఒక ప్రయివేట్ జెట్‌లో వ్యక్తిగతం పేరుతో గ్రీన్‌లాండ్ పర్యటన జరిపాడు.

పనామా కాలువ హంకాంగ్‌కు చెందిన సికె హచిసన్ కంపెనీ ఆధీనంలో ఉంది, రెండు వైపులా ఉన్న రేవులను నిర్వహిస్తున్నది. అమెరికా నౌకలకు ఎక్కువ మొత్తాలను వసూలు చేస్తున్నదని, అది చైనా కంపెనీ అని ట్రంప్ ఆరోపించాడు. దీన్ని పనామా అధ్యక్షుడు జోస్ రావుల్ ములినో ఖండిస్తూ చైనా జోక్యం ఏమాత్రం లేదని స్పష్టం చేశాడు. పసిఫిక్–అట్లాంటిక్ సముద్రాలను కలుపుతూ 1910దశకంలో ఈ కాలువను అమెరికా నిర్మించింది. 2000 సంవత్సరం జనవరి ఒకటి నుంచి పనామా ఆధీనంలోకి వచ్చింది. దాన్ని తమ మిలిటరీ కోసం నిర్మించినందున తమకు తిరిగి కావాలని గతంలో కూడా ట్రంప్ అన్నాడు. తిరిగి తీసుకొనే సమయం వచ్చిందన్నాడు. తానేం మాట్లాడినా అమెరికన్లు గుడ్డిగా నమ్ముతారనే భ్రమలో ఉన్న కారణంగానే 2021లో అమెరికా అధికార కేంద్రం కాపిటోల్ భవనంపై జరిగిన దాడిలో హిజబుల్లా తీవ్రవాదులు పాల్గొన్నట్లు ఆరోపించాడు. వైట్‌హౌస్‌లో ఇంకా అడుగు పెట్టక ముందే ఇలా మాట్లాడుతున్నాడంటే జనవరి 20 తరువాత ఏమంటాడో తెలియదు. నియంత హిట్లర్ ప్రపంచానికి ఎలా ముప్పు తెచ్చాడో డోనాల్డ్ ట్రంప్ తీరుతెన్నులను చూస్తే అదేపని చేసేట్లు అనిపిస్తోంది. యావత్ భూమండలాన్ని చాపమాదిరి చుట్టి చంకలో పెట్టుకోవాలని చూసిన ఆ నాజీ చివరకు దిక్కులేని చావు చచ్చాడు. ఈ పిచ్చివాడిని ఏం చేయాలో కాలమే నిర్ణయిస్తుంది.

# సంక్రాంతి ముంగిట్లో సినీ, రాజకీయ పందేలు




సమాజంలో చిరకాలంగా సినిమాలకు రాజకీయాలకూ వాటి వాటి స్థానాలున్నాయి. తమిళనాడులో అన్నాదురైతో మొదలుపెట్టి కరుణానిధి, ఎంజిఆర్‌ల ద్వారా సినిమా రంగ ప్రముఖులు రాజకీయాలలో చక్రం తిప్పడం కూడా ఒక ప్రాతిపదికపైనే జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ అగ్ర కథా నాయకుడైనప్పటికీ నాటి కాంగ్రెస్‌పై ప్రజల అసంతృప్తికి ప్రతిరూపంగానే అధికారంలోకి వచ్చారు. తర్వాత కూడా ఆయన రెంటినీ కలగాపులగం చేసింది తక్కువేనని చెప్పాలి. కానీ గత కొన్నేళ్లలో ఈ పరిస్థితి క్రమేణా మారిపోతున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది. దేశంలోనే వసూళ్లలో రెండవ స్థానంలోకి వచ్చిన 'పుష్ప2' త్వరలో రాబోతున్న 'గేమ్ చేంజర్' మధ్య కాలంలో ఘటనలు దానికి పరాకాష్ట. ఏది సినిమానో ఏది రాజకీయమో ప్రజలకు ఏ ప్రయోజనమో తెలియని గందరగోళం నెలకొంది. 'పుష్ప2' విడుదల సందర్భంలో జరిగిన దురదృష్టకర సంఘటనలపై ఎడతెగని చర్చ వాతావరణాన్ని అత్యంత వివాదాస్పదం చేసింది. ఈలోగా రాజమండ్రి దగ్గర జరిగిన 'గేమ్ చేంజర్' ఈవెంట్‌కు హాజరైన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనతో ఈ సినీ రాజకీయ చర్చ ఎ.పి కి మారింది. తమ తమ అవసరాల కొద్దీ, అక్కసుల కొద్దీ మాట్లాడటం తప్ప ఒక సామాజిక కోణంలో ఎలా స్పందించాలనే దానికి అవసరమైన సంయమనం గానీ సమతుల్యత గానీ బొత్తిగా లోపించాయి. పాలక పార్టీలు, కొన్ని సినిమా వర్గాలు స్వప్రయోజనం నెరవేర్చుకోవడానికి పడే తంటాలు హాస్యా స్పదంగా మారుతున్నాయి. కొంతమంది దీన్ని మరీ ముందుకు తీసుకుపోయి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య, కొన్ని కులాల మధ్య లేదంటే కుటుంబాల మధ్య సమస్యలాగా చేసి చూపడం మరీ దారుణంగా తయారైంది.

**-మసాలాలు దట్టి లాభాల పోటీ**

'బాహుబలి'తో మొదలుపెట్టి పాన్ ఇండియా, పాన్ వరల్డ్ పాట హిందీలోనూ తెలుగు, తమిళ సినిమాలలోనూ బాగా వినిపిస్తున్నది. చిన్న పరిశ్రమ అయిన కన్నడ కూడా కెజిఎఫ్ తర్వాత ఈ హడావుడిలో భాగస్వామి అయింది. ఈ క్రమంలో ఖర్చులు విపరీతంగా పెంచి అవసరం లేని హంగులతో అతి భారీగా తీస్తేగానీ నడవబోవనే భావం బలపడింది. భారీగా పెట్టుబడులు కుమ్మరించగలిగిన లేదా భారాలు భరించగలిగిన కొన్ని కుటుంబాలు సంస్థలే చక్రం తిప్పుతున్నాయనే భావం బలపడింది. చిన్న చిత్రాలు, భిన్న చిత్రాలు కొన్ని విజయం సాధించినా ఆ ప్రయత్నాలకు పెద్దగా ప్రోత్సాహం లేదు. ప్రభుత్వాలు కూడా స్థిరమైన విధానాలతో ముందుకు రావడం లేదు. తారల తళుకులు, పైపై మెరుగులకు వచ్చిన ప్రాధాన్యత ప్రతిభకు, కొత్త గొంతులకు దక్కడం లేదు. రెండు వందల సినిమాలు వస్తుంటే పది కూడా విజయం సాధించడం లేదనే మాట అందరూ అంటున్నారు గాని అందుకు కారణాలు అన్వేషించడం లేదు. మొత్తం చర్చలో సాంకేతిక నిపుణులు అంతకు మించి పని చేసే సినీ కార్మికుల గురించి అసలు చర్చ జరగడం లేదు.

అంతకంతకూ ఖర్చులు పెంచుకుంటూ, అందులో పారితోషికాలకే అత్యధికంగా వెచ్చిస్తూ పరిశ్రమ ఏం చేసినా తమ హీరోల చిత్రాలకు కేరింతలు కొడుతూవున్న, సొమ్ములు వెచ్చించే అభిమానులనే వారే పునాది. ఒకప్పటి అభిమాన సంఘాల పరిస్థితి మారి సోషల్ మీడియా, మీడియాల ద్వారా వీరిని మరింత గట్టిగా ఉపయోగించుకోవడం ఒక వ్యూహంగా మారింది. పదేపదే ఈవెంట్‌లు, జాతరలు, ప్రీరిలీజ్, సాంగ్ రిలీజ్%ూ%ఇలా తొక్కిసలాటతో ఒకటి రెండు వేడుకలను రద్దు చేసుకోవలసిన పరిస్థితులు. వేలాది థియేటర్లలో ఒకేసారి విడుదల చేసి, ఎక్కువ షోలు వేసి తాజా సరుకులా అమ్మేసి సొమ్ములు చుట్టేసుకోకపోతే చల్లబడిపోతుంది. అందుకోసం మల్టీ స్క్రీన్‌ప్లెక్స్‌లు, వీటిపైనా కొద్ది మంది పట్టు. గతంలో లేని విధంగా విడుదల తేదీలు సీజన్లు కూడా కలసి నిర్ణయించుకోవడం నెలల తరబడి వాయిదాలు వేసుకోవడం అంతా మార్కెట్ వ్యూహం. ఆ మార్కెట్ కూడా తెలుగు రాష్ట్రాలను దాటి హిందీ ప్రేక్షకులకూ విదేశాల్లోని వారికి నచ్చేలా రూపొందించడం ఒక వలయంగా మారింది.

**పుష్ప' వివాదం**

'పుష్ప2' విడుదల సందర్భంగా తొక్కిసలాట ఎవరూ కోరుకున్నది కాదుగానీ ఊహించలేనిది కూడా కాదు. పోలీసులు ఆ అంచనాతోనే హీరోను రావద్దని చెప్పామంటున్నారు. వచ్చిన తర్వాతనైనా జాగ్రత్తలు తీసుకున్నట్టు కనిపించదు. ఇందుకు బాధ్యత గురించి పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నా ఆకర్షణ వున్న హీరో పరివారం జాగ్రత్త తీసుకోవడం అన్నిటికన్నా ముఖ్యం. రేవతి అనే మహిళ మృతి చెందడం నిజంగా విషాదకరం. ఆమె కుమారుడు శ్రీతేజ్ విషమంగా గాయపడి ప్రాణాలతో బయటపడటం ఊరట కలిగించినా అతను ఆరోగ్యపరంగా అనేక సవాళ్లను ఎదుర్కోవలసి వుంటుంది. ఈ మరణం ఆలస్యంగా స్పందించిన చిత్ర బృందం అందిస్తామన్న సాయం అందడానికి కూడా అనేక దశలు, విమర్శలు కావలసి వచ్చింది. ఈ ఘటనలను బట్టి పరిశ్రమనే పంపించేయాలన్నట్టు మాట్లాడిన వారిది కూడా తప్పే. అందులో ఆంధ్ర, తెలంగాణ తేడాలు తీసుకొచ్చిన వారిది మరింత పొరబాటు. కావాలని చేయలేదనేది ఒకటైతే కావలసిన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం తప్పక దిద్దుకోవలసిన విషయం.

# చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి

**-టీచర్ తో విద్యార్థి కాళ్ళు మొక్కించిన మతోన్మాదులను తక్షణమే అరెస్ట్ చేయాలి**
**-కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన ప్రధాన కార్యదర్శి**
**-తప్పెట్ల స్కైలాబ్ బాబు**




**మహబూబాబాద్ బ్యూరో జనవరి 9 తరంగాలు**
కాంగ్రెస్ ప్రభుత్వ గత ఏడాది ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో- ప్రకారం చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చిత్తశుద్ధితో అమలు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు మహబూబాబాద్ పట్టణం లోని పెరుమాండ్ల జగన్నాధం భవన్ నిర్వహించిన కేవీపీఎస్ కార్యకర్తల సమావేశంలో . కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన వమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు దళితులకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, దళిత వాడల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులకు అరకొరగా ఉన్న స్మశానవాటికలు కూడా ఆక్రమణకు గురయ్యాయని, జీవో నెంబర్ 1235 ప్రకారం దళిత వాడకు రెండు ఎకరాల భూమి స్మశాన స్థలం కేటాయించాలని జీవో ఉన్నప్పటికీ అమలు కాక ఉన్నచోట ఆక్రమణకు గురవుతున్నాయని చెప్పారు చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం దళిత నిరుద్యోగులకు అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులను ఎంపిక చేసి 12లక్షల రూ. లు ఇవ్వాలన్నారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో పారదర్శకత పాటించాలన్నారు . మతోన్మాత మనువాదులు స్వామి మాల ముసుగులో ప్రభుత్వ ఉపాధ్యాయుడితో విద్యార్థి కాళ్లు మొక్కించడం కూడా హిందూ ధర్మం కిందికి వస్తుందా అని ప్రశ్నించారు తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ కే రాములపై దౌర్జన్యం చేసిన విహెచ్పి,ఆర్ఎస్ఎస్ బజరంగ్ దళ్ కార్యకర్తలను తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆమనువాదుల దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు కుల మతాలకతీతంగా సమైక్యతను చాటాలని చెప్పారు ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, పట్టణ అధ్యకధకార్యదర్శులు చీపిరి యాకయ్య మందుల మహేందర్, పట్టణ నాయకులు పులిపాక నాగరాజు ,మాజీ సర్పంచ్ గద్దపాటి సంతోష్, చేపూరి గణేష్ మచ్చ వెంకన్న పూల,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# మొట్టమొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతి



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 9 తరంగాలు**
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కంకరబోడ్ మొట్టమొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 194వ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా మా అసోసియేషన్ కార్యదర్శి మందుల రఘు మాట్లాడుతూ తాడిత పీడిత అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహాత్మా జ్యోతిరావు పూలే,సావిత్రి బాయి పూలే అడుగుజాడలలో నడిచిన మహానీయురాలు ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.సామాజిక సంస్కర్త సావిత్రీబాయి పూలే సహోద్యోగిగా అసమానతలపై పోరాడిన ధీశాలి ఫాతిమా షేక్ ఆధునిక భారతంలో తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖాజా బాబు అక్రమ్,యూసఫ్, జాకీర్, యాకూబ్,రమేష్,ఇఫ్తేఖార్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భారత్ తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి



**ఆలేరు ఆర్సీ, జనవరి 09(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఆధునిక భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా టైమ్స్ జూనియర్ కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్ట్,రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ డాక్టర్ శేక్ హమీద్ పాశ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మరియు ఫాతిమా షేక్ స్ఫూర్తితో అమ్మాయిలు తమ చదువులను కొనసాగిస్తూ వివిధ రంగాలలో ముందుకెళ్లాలని తెలిపారు.మహిళల విద్య విషయంలో భారత చరిత్రకారులు ఎవరినైనా మరచిపోయారు అంటే అది ఫాతిమా బేగం షేక్ అని తెలిపారు.జోతిబా పూలే పోరాడుతున్న కులతత్వం మరియు బ్రాహ్మణ వ్యతిరేక చర్యల కారణంగా జ్యోతిబా ఫులే తండ్రి అతనిని తన ఇంటి నుండి బహిష్కరించినప్పుడు, ఫాతిమా బేగం షేక్ అతనిని తన ఇంట్లో ఆశ్రయమిచ్చారు. ఫాతిమా షేక్ ఇంట్లోనే ఫులే దంపతులు మహిళల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారని తెలిపారు.ఫాతిమా గ్రామాలకు వెళ్లి తమ కుమార్తెలకు విద్యను అందించడానికి అక్కడి ప్రజలను ప్రేరేపించారని అన్నారు.వర్ణ వ్యవస్థ, కుల అహంకారం అధికంగా ఉన్న ఆ నాటి సమాజ%శీ% లో సాంఘిక సమానత్వం సాధన, స్త్రీ విద్య వ్యాప్తి కోసం సావిత్రి భాయి పూలే చేస్తున్న కార్యక్రమాలలో ఫాతిమా షేక్ తన సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు.ఫాతిమా షేక్ విద్య కోసం, ప్రజలను చైతన్యపరిచేందుకు వెళ్ళినప్పుడు, చాలా సార్లు ప్రజలు రాళ్ళు విసిరారు మరియు కొన్నిసార్లు పేడ విసిరివేయబడిందని అయినప్పటికీ తాను వెనుకడుగు వేయకుండా అనుకున్న లక్ష్యం వైపు ముందుకెళ్లారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అవినాష్(సోను) ప్రిన్సిపల్ వెంకన్న, లెక్చరర్లు జి గోవింద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య జిల్లా అగ్ర భాగాన ఉండేలా కార్యక్రమాల పై అవగాహన పెంపొందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్**



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 9, (తరంగాలు)**
జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ పేర్కొన్నారు. ఐ.డి.ఓ.సి.లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో జరిగే ఆశా మీటింగ్ లకు ప్రోగ్రాం అధికారులు విధిగా హాజరై తమకు సంబంధించిన కార్యక్రమాల అమలుపై విశ్లేషించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన పెంపొందించాలని సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో నార్మల్ డెలివరీ పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి నార్మల్ డెలివేరి వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిపించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఇచ్చే మందులను ఉపయోగించుకునేలా చూడాలని ఆమె పేర్కొన్నారు. ఎన్సిడిఎప్రోగ్రాం లో భాగంగా అందరినీ ఫాలోఅప్ చేసి మందులు వాడెలా చూడాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులు, టీబీ లక్షణాలున్న వారిని గుర్తించి తెమడ పరీక్ష చేయించి ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే అటువంటి వ్యక్తులకు పూర్తి చికిత్సను అందించాలని పేర్కొన్నారు.ఈ సమావేశములో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల రావు ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ శ్రవణ్, డాక్టర్ విజయ్ కుమార్ డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, మంగమ్మ, నీలోహన, గీత, కే . వి.రాజు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ళ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి





**ఆలేరు ఆర్సీ, జనవరి 09(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఆకస్మికంగా ఇన్స్పెక్షన్ చేసి పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ కావడం జరిగింది. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం కూడా చేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ మరియు ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలందరూ కూడా పేద పిల్లలే కావునా మంచిగా భోధన చేస్తూ వచ్చే సంవత్సరము ఎన్రోల్మెంటును రెండు వందలకు పైగా పెంచే విధంగా ప్రయత్నం చేయాలని చెప్పడం జరిగింది.

# తీగారం చెరువులోకి గోదావరి జలాలు



**జఫర్గడ్ ప్రతినిధి,జనవరి09 (తరంగాలు):**
మండలోని తీగారం గ్రామమునకు ఈ సీజన్ పంటల కొరకు చెరువులోకి నీరు అందించాలని రైతులు కోరగా వెంటనే స్పందించి ఘనపూర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసినందుకుగాను దేవాదుల సృష్టికర్త అయిన మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి గ్రామ రైతులు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసి L1 కెనాల్ ద్వారా గోదావరి జలాలు చెరువులోకి రాగానే గ్రామ రైతులు నాయకులు పసుపు కుంకుమ పూలతో పూజలు చేసి హర్షద్వానాలతో సంబరాలు చేసినారు. ఈ కార్యక్రమంలో కెనాల్ ఏఈ వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ గోనే జైపాల్,ఎల్మ కంటి స్వామి, మండల నాయకులు పెండ్లి మనోహర్, కలకోట స్వామి,సింగపురం అశోక్,సీనియర్ నాయకులు అనుముల సంపత్,గోరంతల కుమార్,ముస్కు ప్రభాకర్,సింగపురం దిలీప్,గోరంతల రమేష్, ముస్కు సుధాకర్,కరుణాకర్,రైతులు సముద్రాల ఎల్లయ్య, తౌటి శంకరయ్య, ఎల్లయ్య, ఎల్మకంటి జనార్ధన్, గట్టుమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ప్రెస్ మీట్




**ఆలేరు ఆర్సీ, జనవరి 09(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భూదందాల ఐలయ్యగా మారాడు.కొలనుపాకలో 7 ఎకరాల 22 గుంటల భూమిని 154 మంది పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడు.ఇలాంటి వ్యక్తి కేటీఆర్ మీద మాట్లాడటం సిగ్గుచేటు.కేటీఆర్ స్థాయి ఎక్కడ నీ స్థాయి ఎక్కడ. ఎలాంటి పర్మిషన్లు లేకుండా రాత్రికి రాత్రి భూములు రిజిస్ట్రేషన్ చేయించాడు. అధికార పార్టీ ఎమ్మెల్యే చేసిన భూ దందాలపై సీబీఐ, ఈడీకేసు పెట్టాలి విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. సొంత పార్టీ అవినీతిఎమ్మెల్యేల మీద ఎలాంటి చర్యలు తీసుకుంటారో రేవంత్ రెడ్డి చెప్పాలి. అన్ని ఆధారాలు ఉన్నా బీర్ల ఐలయ్య మీద ఎలాంటి యాక్షన్ తీసుకుంటారో చెప్పాలి. ఎలాంటి ఆధారాలు లేకున్నా కేటీఆర్ మీద కేసు పెట్టారు. లగచర్ల రైతులు, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మీద కేసు పెట్టారు. ఎదురు మాట్లాడిన బీఆర్ఎస్ నాయకుల మీద బెదిరింపులకు పాల్పడుతున్నారు. బీర్ల ఐలయ్య మీద చర్యలు తీసుకునే వరకు విడిచిపెట్టము అని ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ లో అన్నారు.

# కామ్రేడ్ అంగడి ఎల్లయ్య సేవలు అభినందనీయం




**ఆలేరు ఆర్సీ, జనవరి 09(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా,ఆలేరు మండలం,మందనపల్లి గ్రామంలో సిపిఐ(ఎంఎల్) ఎన్డీఆర్ గ్రామ నాయకులు కామ్రేడ్ అంగడి ఎల్లయ్య సంతాప సభ ఐఎఫ్టీయు రాష్ట్ర నాయకుడు పంగ అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి మాట్లాడుతూ కామ్రేడ్ అంగడి ఎల్లయ్య 35 సంవత్సరాల నుంచి ప్రజా ఉద్యమంలో చేసిన సేవలు మరువలేని అని తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి,2 నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి, పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు తుంగ శ్రవణ్ కుమార్,పివైఎల్ రాష్ట్ర నాయకులు పంగ నాగరాజు,ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు జాన్నె మల్లేష్ కోశాధికారి కొత్తపేట చంద్రయ్య, అంగడి ఎల్లయ్య కుమారులు అంగడి కరుణాకర్,అంగడి సూర్యం,కూతుళ్లు పద్మ,కస్తూరి, అంజుల మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఎస్.ఎఫ్.ఐ, డి. వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాలు సందర్భంగా ముగ్గుల పోటీలు




**ఆలేరు ఆర్సీ, జనవరి 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ఎస్.ఆర్ జూనియర్ కళాశాలలో ఎస్ ఎఫ్ ఐ మరియు డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ బొమ్మకంటి బాలరాజు హాజరయ్యి విద్యార్థులు వేసినటువంటి ముగ్గులకు న్యాయనిర్ణేతగా వ్యవహరించి తదుపరి వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న టాలెంట్ నీ వెలికి తీసే విధంగా ఇలాంటి పోటీలు ఉపయోగపడుతాయని అలాగే రానున్న రోజులలో ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పడి చదువుకుని ఉన్నత శిఖరాలను అందుకొని వారి తల్లిదండ్రుల పేరును పెంచే విధంగా ఉండాలని,ప్రస్తుతం ఉన్న జనరేషన్ లో విద్యార్థినిలు చాలా ధైర్యంగా ముందుకు వెళ్ళాలి అని ఎఫ్.ఎఫ్. ఐ డి వై ఎఫ్ ఐ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ డి.వై.ఎఫ్.ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్,సభ్యులు మాధాని నవీన్, మొరిగాడి పృథ్వి, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రణయ్, చింతకింది మల్లికార్జున్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమితులైన ఆల్వాల్ వనజ అశోక్...



**తరంగాలు కుత్బుల్లాపూర్** తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా జగద్గిరిగుట్ట కు చెందిన అశోక్ మెమోరియల్ చాణక్య విద్యా సంస్థల కరస్పాండెంట్ ఆల్వాల వనజ అశోక్ నియమితులయ్యారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బహదూర్ పల్లి లోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ట్రస్మా రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో వనజ పేరును ప్రకటించి రాష్ట్ర కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల కరస్పాండెంట్ స్థాయి నుండి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరకు జగద్గిరిగుట్ట అశోక్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ స్థాయి నుండి కుత్బుల్లాపూర్ మండలం గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాల కరస్పాండెంట్ అసోసియేషన్ ( క్యుఎంఆర్ఎస్పిఏ ) ప్రధాన కార్యదర్శి గా, మండల అధ్యక్షురాలుగా, ట్రస్మా మేడ్చల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా, జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఇలా ఒక మహిళ కరస్పాండెంట్ గా ఉంటూ అంచలంచెలులుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వనజ అశోక్ కు పలువురు కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.గత కొన్నేళ్లుగా గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలలు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అలాగే టీచింగ్ - నాన్ టీచింగ్ స్టాఫ్ కు కూడా హెల్త్ కార్డులు అందించేలా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పదవి అప్పగించిందుకు చిత్తశుద్ధితో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని వనజ తెలిపార

## రైలు నుండి పడి వ్యక్తి దుర్మరణం



**కేసముద్రం,జనవరి 9, (తరంగాలు)** రైలు నుండి పడి వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన కేసముద్రంలో చోటు చేసుకుంది.రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 8 బుధవారం సాయంత్రం సుమారు ఏడు గంటలకు ఒక గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు 35-40 సంవత్సరాలు కేయం.ఎన్వో 424/9-7 అప్ లైన్ తాళ్ల పూసలపల్లి కేసముద్రం రైల్వే స్టేషన్ ల మధ్య గుర్తు తెలియని రైలు బండి నుండి పడడం వల్ల శరీరం కాళ్లు చేతులు విరిగి మరణించాడు.మృతుడు బ్లాక్ కలర్ జీన్స్ ప్యాంట్ బ్లాక్ కలర్ స్వెటర్,వైట్ కలర్ టీ-షర్ట్ ధరించి ఉన్నాడు.మృతుడు 5'5"ఎత్తు కలిగి ఉండి,ఏరోడ్ నుండి విజయవాడ గల రైల్వే ప్రయాణ టికెట్ కలదు.మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు గాని గుర్తింపు పత్రాలు గాని లేవు.శవాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీ లో భద్రపర్చనైనది.వివరాలు తెలిసినచో రైల్వే హెడ్ కానిస్టేబుల్ పి.రాజు 9441557232,8712658585 కి తెలియపరచగలరు.

# రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం తేవాలి

-ఏఐయుకేఎస్




**మహబూబాబాద్ బ్యూరో జనవరి 9 తరంగాలు** ఆరుగాలం కష్టపడి రైతు కల పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. ఏఐకేయూఎస్ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రాలలో రైతాంగ డిమాండ్స్ డే జరపాలని ఇచ్చిన పిలుపులో భాగంగా మహబూబాబాద్ పట్టణలో రైతాంగంతో ర్యాలీ నిర్వహించారు. చిన్న చంద్రన్న మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైనారని అన్నారు. మోడీ గత 11 సంవత్సరాల క్రితం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకొస్తానని ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని బహుళ జాతి కార్పోరేట్ కంపెనీల లాభాల కోసం విత్తనాల నుండి పురుగుమందులు ఎరువుల వరకు విపరీతమైన ధరలు పెంచి రైతులపై మాయలేని భారాన్ని మోపారన్నారు. రైతు పంట అమ్ముకోవడానికి వచ్చిన మార్కెట్ యార్డులను మార్కెట్ శాఖలను పూర్తిగా ప్రధాని అంబానీ కంపెనీలకు అప్పచెప్పారని అన్నారు. రైతు భరోసా సాగు చేస్తున్న రైతులందరికీ ఒకేసారి ఇయ్యాలని అన్నారు. ప్రైవేట్ అప్పులతో రైతాంగం దివాలా తీసి అప్పలపాలవుతున్నారని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కులీలకు 200 రోజులు పనిస్తూ రోజు ఆరు వందలకు వేతన వస్తే నేటి పెరిగిన ధరలు కోనుగొనడం కొంత ఉపశమనం ఉంటుందన్నారు. మోడీ సర్కార్ నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేస్తున్నారని ఆరోపించారు రైతాంగం ఐక్య ఉద్యమాల ద్వారా మోడీ సర్కార్కు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసాను 15 వేల నుండి 12 వేలకు తగ్గించటం అన్యాయమని గత వర్షాకాలం పంటకు నేటి యాసంగి పంటలకు వెంటనే రైతు భరోసా విడుదల చేయాలని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ వెంటనే రైతాంగానికి చేయాలని కోరారు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, ,ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం లు మాట్లాడుతూ రైతాంగం చేస్తున్న పోరాటాలకు ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందని అన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పూణెం ప్రభాకర్ అధ్యక్షత వహించగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య, ఉమ్మగాని సత్యం తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు ఊడుగుల రాములు జక్కుల యాకయ్య ఈక బిక్షం కురసం రంగయ్య కంగాల పాపయ్య జంపాల రాంప్రసాద్ చింతా నవీన్, పూణెం అశోక్, కుర్సం సురేష్,జక్కుల యాకయ్య ఈర్ల వెంకన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు

# ఆత్మకూరు(ఎం)మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం







-ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 09 (తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దఎతున్న ఘనస్వాగతం పలికారు. మొదటగా ఆత్మకూరు(ఎం) మెయిన్ రోడ్డు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు చాలా ఏళ్ల సహకారం చేయడం కోసం డబుల్ రోడ్డు (1.75 కోట్ల నిధులతో) శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత గోదావరి జలాలతో ఆత్మకూరు(ఎం)వీర్ల చెరువు నిడటంతో చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆత్మకూరు(ఎం) ప్రైమరీ స్కూల్ దగ్గర అంగన్వడి భవనం (12 లక్షల నిధులతో) శంకుస్థాపన చేసి విద్యార్థులను మందలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంది, విద్య ఎలా నేర్పుతున్నారో అడిగి తెలుసుకున్నారు మంచిగా చదువుకొని తల్లి తండ్రులకు మంచి పేరుతేవాలన్నారు. పాఠశాలలో వికలాంగుల విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలను, అంగన్వాడీని సందర్శించారు,ఆ తర్వాత నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, యువజన నాయకులు, విద్యార్థి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలి

-తిరుమలాయపాలెం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్.



**పాలేరు ఆర్సీ .09జనవరి(తరంగాలు)** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని మహిళలకు పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. దీనిలో పాల్గొనే మహిళలు శుక్రవారం సాయంత్రం 4గంటల వరకు ఈ నెంబర్లను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలోపేర్కొన్నారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక బహుమతులు అందజేయబడతాయని అన్నారు. వీటికి సరిపడ ముగ్గు,కలర్స్ తెచ్చుకోవాలని తిరుమలాయపాలెం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ యాదవ్ కోరారు.

# లేఅవుట్ లోని రోడ్డును ప్లాట్లుగా విక్రయించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**-రోడ్డు స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలి**

**-ఎం సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు మ(రి)పెల్లి మొగిళి,జాటోత్ బిచ్యానాయక్ ల డిమాండ్**



కేసముద్రం, జనవరి 9, (తరంగాలు)
కేసముద్రం విలేజి అంగడి ప్రాంతంలో లేఔట్ లోని రోడ్డును ఆక్రమించుకొని అక్రమంగా ప్లాట్లుగా విక్రయించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఎం సిపిఐ) మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మ(రి)పెల్లి మొగిళి,జాటోత్ బిచ్యానాయక్ లు డిమాండ్ చేశారు.గురువారం తాహసిల్దార్ దామోదర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఎం సిపిఐ) మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మ(రి)పెల్లి మొగిళి,జాటోత్ బిచ్యానాయక్ లు మాట్లాడుతూ కేసముద్రం విలేజి గ్రామపంచాయతీ పరిధిలోని అంగడి ప్రాంతంలోని సర్వే నెంబరు 262/31లో 1).సారకండ్ల కొమురారెడ్డి 2). సారకండ్ల సత్తిరెడ్డి 3).సారకండ్ల వేణుగోపాల్ రెడ్డిలకు చెందిన 5305 చ.గజాల స్థలం కలదని తెలిపారు.దాదాపు 20 ఏళ్ల క్రితం ఇట్టి 5305చదరపు గజాల స్థలంలోంచి 4230 చదరపు గజాల స్థలాన్ని 19 ప్లాట్లుగా 1075 చదరపు గజాల స్థలాన్ని 20 అడుగుల వెడల్పుగల రోడ్డుగా ప్రతిపాదిత లేవుట్ తయారు చేసినట్లు తెలిపారు.ఇట్టి భూమి ప్రభుత్వ సర్వే నెంబరు కావడంతో ఇంటి నెంజరుపై రిజిస్ట్రేషన్ చేస్తూ అన్ని ప్లాట్లను దశాబ్దాల క్రితమే అసలు యజమానులు విక్రయించినట్లు తెలిపారు.ఆ తర్వాత కొన్నేళ్లకు ప్రతిపాదిత లేవుట్లోని 1075 చదరపు గజాల 20 ఫీట్ల రోడ్డు స్థలాన్ని కూడా ప్లాట్లుగా చేసి కొంతమంది అక్రమంగా విక్రయించినట్లు చెప్పారు.ఇట్టి విషయంపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లడంతో అధికారులు విచారణకు వస్తున్నట్లు తెలుసుకున్న గ్రామపంచాయతీ నిర్వాహకులు రోడ్లను ప్లాట్లుగా విక్రయించిన డోర్ నెంబర్లను అకస్మాత్తుగా రద్దు చేసినట్లు ఆరోపించారు.ఈ అక్రమ విక్రయాలపై విచారణ జరిపి, రోడ్డు స్థలంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ప్రజలకు అవసరమయ్యే రోడ్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.వారి వెంట దయ్యాల కుమార్,ఉల్లి ప్రతాప్,ఎస్.యాకయ్య తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సంజీవరెడ్డి



కేసముద్రం, జనవరి 9, (తరంగాలు)
కల్వల గ్రామవాసి కట్ట వెంకన్న బుధవారం మరణించగా విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.అలాగే గణపారపు హైమాకు సీఎం రిఫండ్ ద్వారా వచ్చిన చెక్కును అందజేయడం జరిగింది.వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్,గంట రామ్మోహన్ రెడ్డి,ఓరుగంటి శ్రీనివాస్,యుగంధర్ డొనికని,బొడ్డు బిక్షం,చిరగాని యాదగిరి,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# మా అసోసియేషన్, తెలంగాణ ఏ బి ఎస్ ఎఫ్, ఆధ్వర్యంలో షేక్ ఫాతిమా 194వ జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 9 తరంగాలు
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు తిరుమల నర్సరీ గార్డెన్ నందు ముస్లిం మొదటి ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 194వ జయంతి సందర్భంగ ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు , మా అసోసియేషన్ వ్యవస్థక అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం , ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,బీసీ జాతీయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ, పాల బిందెల మల్లయ్య, మాజీ వార్డు నెంబర్ ఎడ్ల రమేష్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఫయాజ్, మార్నిని కిరణ్, పరంధామయ్య రాజేందర్, ఎండి కాజా పాషా, పాల్గొని ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ 9 జనవరి 1831 సంవత్సరంలో పుట్టిన ఒక భారతీయ విద్యావేత్త సంఘ సంస్కర్త, ఆమె సంఘ సంస్కర్తలు జ్యోతిరావ్ పూలే సావిత్రిబాయి పూలే సహోద్యోగి, భారతదేశపు మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా విస్తృతంగా పరిగణించబడుతుంది. ఫాతిమా షేక్ ఫాతిమా షేక్ మియాన్ ఉస్మాన్ షేక్ సోదరి, అతని ఇంట్లో జ్యోతిరావు సావిత్రిబాయి పూలే నివాసం ఉండేవారు. ఆధునిక భారతదేశంలోని మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరైన ఆమె బహుజన పిల్లలకు ఫూల్స్ పాఠశాలలో విద్యను అందించడం ప్రారంభించింది. జ్యోతిరావు సావిత్రీబాయి పూలే ఫాతిమా షేక్‌తో కలిసి అణగారిన వర్గాలలో విద్యను వ్యాప్తి చేసే బాధ్యతను చేపట్టారుసింథియా ఫర్రార్ అనే అమెరికన్ మిషనరీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణా సంస్థలో ఇద్దరూ చేరినప్పుడు షేక్ సావిత్రిబాయి పూలేను కలిశారు . ఆమె ఫూల్స్ స్థాపించిన మొత్తం ఐదు పాఠశాలల్లో బోధించింది ఆమె అన్ని మతాలు కులాల పిల్లలకు బోధించింది. షేక్ 1851 లో ముంబై అప్పటి బొంబాయి లో రెండు పాఠశాలల స్థాపనలో పాల్గొన్నారని వారి సేవలను కొనియాడారు.

# బోడ గుట్ట తండాలో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు.

**-తల్లులు,పిల్లలకు పోటీలు**



కేసముద్రం, జనవరి 9, (తరంగాలు)
కేసముద్రం మండలంలోని పీక్లాతండ శివారు బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినిల తల్లులకు, విద్యార్థినిలకు వేరువేరుగా నిర్వహించిన ఈ పోటీలు అలరించాయి. రంగు రంగుల రంగవల్లులతో పాఠశాల ఆవరణం ఆకట్టుకుంది. తల్లులు, పిల్లలు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సంప్రదాయాలు ఉట్టి పడేలా వేసిన ముగ్గులు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. వెంకట్రాం నర్సయ్య, ఉపాధ్యాయులు గనెయాదగిరి గనె పవన, గ్రామ కార్యదర్శి నివాస్, అంగనవాడి టీచర్ నీల, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారీమణుల ఆధ్వర్యంలో ఘనంగా ఫాతిమా షేక్ జయంతి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
భారతదేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయులు,ప్రముఖ సంఘ సంస్కర్త ఫాతిమా షేక్,జయంతి కార్యక్రమాన్ని గురువారం వీరా నాది మనుల వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సమితి కార్యదర్శి స్పందన నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు.కేక్ కట్ చేసిన అనంతరం సమితి అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి,ప్రధాన కార్యదర్శి జ్యోతి,ఉపాధ్యక్షురాలు త్రివేణి,గౌరవ సలహాదారులు సుశీల బాయి,ముఖ్య అతిథులు రావుల వెంకటేశ్వర్లు,బత్తిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఫాతిమా షేక్ సేవలను కొనియాడారు.1831లో మహారాష్ట్ర పూనే లో జన్మించిన ఫాతిమా షేక్ ఆనాడు పూలే దంపతులతో కలిసి మహిళల విద్య కోసం కృషి చేశారని పేర్కొన్నారు.పూలే దంపతులకు తన దగ్గరే ఆశ్రయం కల్పించి,సంఘ సంస్కరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ఆమె ఆశలను ఆశయాలను కొనసాగించడమ నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వక్తలు కొనియాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే తో పాటు ఫాతిమా షేక్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమితి నాయకులు కవిత,ప్రమీల,భవాని,కృష్ణవేణి,సుజాత,రఘాన్సీ,అనిత,సంధ్య,కల్పన,జాన్ బీ,సుభద్ర,అనురాధ,నాగేంద్ర,విజయ,పగిడిపల్లి నాగేశ్వరరావు, జావేద్,రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి యువజనోత్సవాలకు ఖమ్మం జిల్లా దమ్మాయిగూడెం విద్యార్థి

**-తల్లిదండ్రుల పెంపకమే ఈ రోజున ఉన్నత స్థాయికి**

**-కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు కృతజ్ఞత తెలిపిన వీరదాసు శ్రీనాగ వర్షిత్**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం
తిరుమలాయపాలెం మండలం: తెలంగాణ రాష్ట్ర ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం, దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరదాసు వెంకటరమణయ్య-నాగేంద్రలకు ఒక కుమారుడు ఒక కుమార్తె, కుమారుడు శ్రీనాగవర్షత్, కుమార్తె శ్రీహర్షిని, శ్రీ హర్షిని కి 13 సంవత్సరాలు ఖమ్మం దానవాయిగూడెం గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. కుమారుడు శ్రీనాగ వర్షిత్ చిన్నతనం నుండే తల్లిదండ్రుల పెంపకంలో పెరిగి తల్లిదండ్రుల ప్రేమను పొందుతూ తల్లిదండ్రులను గౌరవిస్తూ, చిన్నప్పటి నుండి గవర్నమెంట్ బడులలో చదువుతూ... పదవ తరగతి పాసై, పాల్వంచ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ద్వితీయ సంవత్సరాన్ని చదువుతూ ఉన్నాడు. ఈ క్రమంలో శ్రీనాగ వర్షత్ కి ఒక అవకాశం వచ్చింది. 2025 జనవరి 6 వ తారీఖున హైదరాబాదులో బోట్ క్లబ్లో ఉత్సవాలు నిర్వహించారు. అట్టి ఉత్సవాల్లో నాగవర్షత్ పాల్గొనడం జరిగింది. గ్లోబల్ వార్నింగ్ ఇతివృత్తిలో రూపొందించిన చిత్ర లేఖనం నాగ వర్షిత్ కు ప్రథమ బహుమతిని తెచ్చింది.ఈ క్రమంలో అన్ని జిల్లాల నుండి 66 స్కూళ్ల విద్యార్థులు పోటీపడ్డారు. కాని 66 స్కూళ్లలో నుండి వచ్చిన విద్యార్థుల కంటే కూడా శ్రీనాగ వర్షిత్ ప్రథమ బహుమతిని అందుకున్నాడు. తనను ఇంకొక అవకాశం వరించింది. ఢిల్లీలో ఈనెల 10,11,12, తారీకుల్లో జరగబోయే జాతీయస్థాయి యూత్ ఫెస్టివల్లో పాల్గొనటానికి మొదటి అవకాశం దొరికింది. శ్రీనాగ వర్షిత్ కి తన మనసులో ఆనందానికి హద్దులు అవధులు లేవు. తల్లిదండ్రులు నన్ను పెంచిన పెంపకానికి మొదటి బహుమతిగా నా తల్లిదండ్రులకి అందజేస్తున్నానని తను సంతోషపడుతూ తన సంతోషాన్ని తన తల్లిదండ్రులకు వ్యక్తం చేశాడు. చిన్నప్పుడు నుండి కూలి పనులు చేసి పెంచిన తల్లిదండ్రుల రుణాన్ని మొదటిగా తీర్చుకునే అవకాశం కలిగిందని తల్లిదండ్రులను హత్తుకున్నాడు. ఈ క్రమంలో కూడా తనకు మొదటి సంవత్సరము నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సర వరకు చదువు నేర్పించిన తన ఉపాధ్యాయులకు కూడా తను కృతజ్ఞతలు తెలియజేశాడు. మరి ముఖ్యంగా కళాశాల ప్రధానాచార్యులు అనిల్ కుమార్, ఉప ప్రధానాచార్యులు అన్వేష్, ఎన్.నాగేశ్వరరావు, సీనియర్ అధ్యాపకులు ఆర్.కృష్ణ, సరోజ, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశాడు.

# రామ శ్రీనివాస్ ప్రధమ వర్ధంతి వేడుకలు



**తరంగాలు/సంగెం**

మండల కేంద్రంలో రామ శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళిర్పించిన పద్మశాలి కుటుంబ సభ్యులు -శ్రీనివాస్ మరణం పద్మశాలి సమాజానికె కాదు యావత్ తెలంగాణకే తీరని నష్టం..-పద్మశాలి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కండగట్ల నరహరి పద్మశాలీల ఐక్యతకు,అభ్యున్నతికి ఎనలేని సేవ చేశారని,భారత దేశ చరిత్రలోనే పద్మశాలి సంఘంను తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వపరంగా సంఘంను రిజిస్ట్రేషన్ చేసిన ఘనత రామ శ్రీనివాసుకే దక్కుతుందని పద్మశాలి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కందగట్ల నరహరి అన్నారు.గురువారం రోజున సంగెం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో రామ శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ..రామ శ్రీనివాస్ మోక్షారామా ఫౌండేషన్ పేరుతో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టారని,అమ్మ ఒడి పేరుతో అనాథలు,వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని మరియు వరల్డ్ పద్మశాలి సంఘం వ్యవస్థాపకులు మరియు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వ్యవస్థాపకులు రామ శ్రీనివాస్ అని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.నిత్యం పద్మశాలి సమాజ శ్రేయస్సు కోసం తపించే వారు అని,శ్రీనివాస్ మరణం పద్మశాలి సమాజానికె కాదు యావత్ తెలంగాణ కి తీరని నష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొంతం వేణు, కార్యవర్గ సభ్యులు బూర ప్రకాష్, బిట్ల రామకృష్ణ, కందగట్ల సంపత్,బిట్ల తిరుపతి,కందగట్ల వెంకటేశ్వర్లు, పేరాల లక్ష్మీనర్సయ్య, బిట్ల వేణు, ఇప్పకాయల రాజనరేంద్ర పులిపాటి మధు సుధాన్ , కటకం భిక్షపతి, అందె కృష్ణ మూర్తి, బిట్ల ఉప్పలయ్య, ఇప్పకాయల లక్ష్మీనారాయణ, భిక్షపతి, బిట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండల కేంద్రంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**పాలేరు ఆర్సీ.09జనవరి (తరంగాలు)**

ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి . జన్మదిన సందర్భంగా కూసుమంచి మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుక నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూసుమంచి బి ఆర్ఎస్, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఆధ్వర్యంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు మాజీ జడ్పీటీసీలు , స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు..




**జఫర్గఢ్ ప్రతినిధి,జనవరి09,(తరంగాలు):**

హన్మకొండ లోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ నయీమ్ నగర్ నందు జరిగినఅలాగే కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్ లో జరిగిన పోటీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల జాఫర్గడ్ విద్యార్థులు పాల్సన్ రాజ్, నక్క సాంబరాజు, పెంతల అనిల్ క్విజ్ విభాగంలో మూడవ స్థానం గెలుపొందడం జరిగింది.అలాగే వ్యాసరచన పోస్టర్ పెయింటింగ్, గ్రూప్ డాన్స్ లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్ అధ్యాపకులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# బోనస్ తో రైతుల కళ్ళల్లో ఆనందం

**-టిపిసిసి సభ్యులు దస్రు నాయక్**
**-హమాలీ,కూలీలకు సన్మానం**



**కేసముద్రం,జనవరి 9, (తరంగాలు)**

కాట్రపల్లి గ్రామంలో పిఎసిఎస్ దన్నసరి వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ముగింపు సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సెంటర్ ఇన్చార్జ్ జల్లే మహేష్ ఆధ్వర్యంలో 25 వేల బస్తాలతో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయడంతో రైతులు హమాలీలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గుగులోతు దస్రు నాయక్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వము ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక క్వింటాలకు 500 బోనస్ తో సహా నగదు రైతుల అకౌంట్లో జమ చేస్తూ ఎన్నడు లేని విధంగా రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తూ రైతులు ఆనందం వ్యక్తం చేశారు.గతంలో రైతుల ధాన్యం లో నుండి ఒక క్వింటాలకు ఐదు కిలోల చొప్పున తరుగు పేరుతో దోపిడి చేస్తూ తేమ శాతం తాలు ఉందని కటింగ్ చేస్తూ రైతులను ఎన్నో,ఇబ్బందులకు గురి చేశారు రైతుల వడ్లు కాంటాలు కాగానే సంబంధిత మిల్లులకు ప్రభుత్వమే వాహనాల ద్వారా రైతులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తూ సకాలంలో రైతులను ఆదుకోవడం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులకు అండగా ఉంటూ మార్కెట్ యాజమాన్యం కి సహకరించినటువంటి రైతు హమాలి కూలీలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సందర్భంగా హమాలి కూలీలను మార్కెట్ ఇన్చార్జి జల్లే మహేష్ శాలవలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సింగిల్ విండో డైరెక్టర్ జల్లి ఏలియా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎదురబోయిన సురయ్య,జల్లి రవీందర్, అడప రవీందర్,రైతులు అమాలి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల బలోపేతంతో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**




**మహబూబాబాద్ బ్యూరో జనవరి 9 తరంగాలు**

కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల బలోపేతం ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని, ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ మల్టీ పర్పస్ కోపరేటివ్ సొసైటీ ల ద్వారా క్షేత్రస్థాయిలో వ్యవసాయం, పాడి పరిశ్రమ, మధ్య పరిశ్రమ, గీతా పరిశ్రమ, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, జన్ ఔషధం వేరు హౌస్, పాల శీతల కేంద్రాలు, బీసీ కార్పొరేషన్ ఇతర కార్పొరేషన్ల, సొసైటీల ద్వారా జరిగే పథకాల అమలు తోపాటు మరింత వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తూ సంఘాలను చైతన్య పరుస్తుందని అన్నారు, జిల్లాలో కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు,సహకార సంఘాల అభివృద్ధి కోసం జాయింట్ వర్కింగ్ కమిటీ వేసి సంబంధిత అధికారులను సభ్యులుగా చేర్చి పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, సంబంధిత శాఖల అధికారులు వారి ఆధ్వర్యంలో నిర్వహించే సొసైటీలు కార్యక్రమాలను విస్తృతపరిచి సంఘాలను బలోపేతం చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ కే.వీరబ్రహ్మాచారి, డిసిడిసి కన్వీనర్ డిసిఓ ఎన్.వెంకటేశ్వర్లు, డిఏఓ విజయనిర్మల, జడ్పీ సీఈవో పురుషోత్తం, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్, డిసిబిబి రజిత, విజయ డైరీ ప్రతినిధి,తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఖిల్లా పైకి వెళ్లే రోప్ వే మార్గం,జాఫర్ బావి పునరుద్ధరణ పనులు,సుందరీకరణ చేసే ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్**






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ఖమ్మం ఖిల్లా పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న రోప్ వే,జాఫర్ బావి అభివృద్ధి తో ఖమ్మం పర్యాటక ప్రాంతంగా మారుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా ప్రాంతం పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడంలో భాగంగా జాఫర్ బావి పునరుద్ధరణతో పాటు,పర్యాటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు కలెక్టర్ ఖిల్లా మెట్ల మార్గం ద్వారా అధికారులతో కలిసి ఖిల్లా పైకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఖమ్మం ఖిల్లాకు రోప్ వే ఏర్పాటుకు అనువుగా ఉండే మార్గం, ఎక్విప్మెంట్, ఖమ్మం ఖిల్లాకు రావడానికి రోడ్డు అనుకూలత, పార్కింగ్,టాయిలెట్స్ ఏర్పాటుపై పరిసరాలను తిరిగి కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.అంతకుముందు జాఫర్ బావిని, బావి వైపు జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ డా.శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...ఖిల్లాపై పర్యాటకు లకు ఆహ్లాదం కలిగే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.మంత్రుల ఆదేశాల మేరకు ప్రజలకు అనుకూలంగా,ఖిల్లాకు పూర్వ వైభవం వచ్చే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. సందర్శకులు ఖిల్లాకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలగకుండా వచ్చేలా ఏర్పాట్లతో పాటు ప్రత్యేక హంగులతో లైటింగ్,అనువైన పార్కింగ్ పనులు ప్రారంభిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి,అర్బన్ తహసీల్దారు రవికుమార్,మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

# 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి



**-ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్**
**-రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఇందిరమ్మ లబ్దిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకురావడం జరిగిందని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే indirammaindlu.telangana.gov.in కు ఫిర్యాదు చేయవచ్చు.ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు ఫిర్యాదుదారుని మొబైల్ కు మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది.గ్రామాల్లో ఎంపీడీవో,పట్టణాల్లో మున్సిపల్ కమీషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళు ంది.ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది,ఎలాంటి మధ్యవర్తులకు తావులేకుండా అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటుంది. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8వ తేదీనాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాలలో 95 శాతం పూర్తికాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయింది.త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇండ్ల నిర్మాణానికి చేపట్టవలసిన కార్యాచరణపై దృష్టి సారించాలని అలాగే అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.మొదటి విడతలో నివాసస్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని,రెండవ దశలో ప్రభుత్వమే నివాస స్థలంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని అన్నారు.మొదటి విడతలో వికలాంగులు,ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు,ట్రాన్స్ జెండర్లు,సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేదని,ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి లబ్దిదారులే ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించాం.లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా ఇండ్లు నిర్మించుకోవచ్చని చివరి లబ్దిదారుని వరకు ఇండ్ల మంజూరు చేసి నిర్మించే బాధ్యత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని మరోమారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్ వెబ్‌సైట్ ను రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభించారు.

# గేమ్ చేంజర్ మూవీకి అడ్వాన్స్ బుకింగ్ లేనివాళ్లు రావద్దు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** గేమ్ ఛేంజర్ సినిమా నేడు (జనవరి 10) రిలీజ్‌కు అవుతున్న నేపథ్యంలో ఉదయం 4 గంటలకు సినిమా ఎక్స్‌ట్రా షో సంబంధించిన ఆన్‌లైన్ టిక్కెట్లు లేకుండా సినిమా థియేటర్ల పరిసరాలలోకి ఎవరు కూడా రావద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.ఇటీవల హైదరాబాదు థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలలో భాగంగా టిక్కెట్లు లేని వారిని దియేటర్ల పరిసరాలకు అనుమతించడం లేదని, అదేవిధంగా దియేటర్ల వద్ద బాణసంచా కాల్చడం నిషేధమని తెలిపారు. శాంతియువ వాతావరణానికి ప్రజలు/సిని అభిమానులు పోలీసులకు సహకరించాలని సూచించారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.గేమ్ చేంజర్ మూవీ ఎక్స్ట్రా షో ఆన్లైన్ టికెట్ లేని వాళ్ళు థియేటర్ పరిసర ప్రాంతానికి రాకూడదు,గేమ్ ఛేంజర్ సినిమా రైపు (జనవరి 10) రిలీజ్‌కు అవుతున్న నేపథ్యంలో ఉదయం 4 గంటలకు సినిమా ఎక్స్‌ట్రా షో సంబంధించిన ఆన్‌లైన్ టిక్కెట్లు లేకుండా సినిమా థియేటర్ల పరిసరాలలోకి ఎవరు కూడా రావద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.ఇటీవల హైదరాబాదు థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలలో భాగంగా టిక్కెట్లు లేని వారిని దియేటర్ల పరిసరాలకు అనుమతించడం లేదని, అదేవిధంగా దియేటర్ల వద్ద బాణసంచా కాల్చడం నిషేధమని తెలిపారు. శాంతియువ వాతావరణానికి ప్రజలు/సిని అభిమానులు పోలీసులకు సహకరించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

# ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవ ఎన్నిక





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా యలమందల జగదీష్,గుండ్లపల్లి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘ కమిటీ సభ్యులు 12 మంది తెలియజేశారు.గత పాలక కమిటీ గడువు ముగిసినందున సభ్యత్వం తర్వాత అధ్యక్ష కార్యదర్శుల కొరకు షెడ్యూల్ విడుదల చేయడమైనదని,పోటీకి ఎవరూ రానందున ఇద్దరు వ్యక్తులు మాత్రమే అధ్యక్ష కార్యదర్శి పదవులకు నామినేషన్ వేశారని,నిర్ణీత సమయంలో ఎవరూ నామినేషన్ వేయనందున వచ్చిన ఇద్దరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.అధ్యక్షులుగా యలమందల జగదీష్,కార్యదర్శిగా గుళ్ళపల్లి శ్రీనివాసరావు లను మూడు సంవత్సరాల పాటు అధ్యక్ష కార్యదర్శులు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎలమందల జగదీష్ మాట్లాడుతూ నేటి నుంచి సంఘ అభివృద్ధికి తోడ్పడుతూ, సంఘంలో ఏ సభ్యుడికి ఆపద వచ్చినా అన్నివేళలా అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరిస్తానని,త్వరలో సభ్యులందరికీ ఐడి కార్డులు అందజేపిస్తానని తెలియజేశారు.తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతను అప్పగించిన సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దోమకొండ నాగేశ్వరరావు,సురభి సైదులు,శ్రీగాద శ్రీనివాస్,గుండె మెడ గిరి ప్రసాద్,సూత్రపు శ్రీనివాస్,రాము,తుపాకుల కృష్ణయ్య,నాగవల్లి ప్రభాకర్, రాసామల్ల నరసింహారావు,గాధ శ్రీనివాసరావు,గజ్జల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నాం

**-దొంగతనాలు నియంత్రణకు పటిష్టమైన రక్షణ చర్యలు**
**-సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**
**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు.దీనికి అనుగుణంగా ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు.ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో ఉన్న నగదు,బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట తీసుకుని వెళ్లాలని లేదా...బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,రాత్రి వేళల్లో వీధుల్లో పెట్రోలింగ్, బీట్ గస్తీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట కాలనీలతో పాటు కమిషనరేట్ పరిధిలోని బస్టాండ్,ఆటో అడ్డా,రైల్వే స్టేషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు.పోలీసుల సూచనలు ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది.ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు,వెండి,డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు.బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది.విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు.బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు.ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి.మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి.ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా లకెమెరాలు పెట్టాలి.స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్‌ను తమ ఫోన్లలో ఉంచుకోవడం మంచిది.చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం,ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఇంట్లో ఎవరైనా మహిళలు,వృద్దులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి.ప్రతి ఒక్కరు ఈ సూచనలను పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# నేడు ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్న మంత్రి పొంగులేటి సతీమణి మాధురి



**పాలేరు ఆర్సీ.09జనవరి (తరంగాలు)** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు నేలకొండపల్లి , కూసుమంచి మండలాల్లో రేపు (శుక్రవారం) జరగనున్న ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచే మహిళలకు మంత్రి సతీమణి పొంగులేటి మాధురి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేయనున్నారు. నేలకొండపల్లిలో ఉదయం 11.00 గంటలకు, కూసుమంచిలో సాయంత్రం 04.00 గంటలకు హాజరవుతారు. కావున రెండు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా కోరుతున్నాం.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని,రైతుల సంక్షేమానికి కట్టుబడి వున్న ప్రభుత్వం అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.తల్లాడ మండలం పరిధిలోని గంగదేవిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యాలయం భవనం,గోదాము ప్రారంభోత్సవ సందర్భంగా గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖా,సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు తోపాటు రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతుల బాగోగుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు చేపట్టారన్నారు.ఒకే దఫా 2 లక్షల రూపాయల రుణమాఫీ,క్వింటాలుకు 500 రూపాయల బోనస్,త్వరలో ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా వంటి రైతు శ్రేయస్సు కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతులకు ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వానికి రైతులు సంపూర్ణ మద్దతు తెలపాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమాల్లో సొసైటీ అధ్యక్షులు వీరభద్రరావు, ఖమ్మం డి సి ఓ జి.గంగాధర్,డిసిసిబి,సీఈవో,డి సి ఎం ఎస్ బిజినెస్ మేనేజర్ కె.సందీప్,రైతు సంఘం నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డ గంజాయి వ్యాపారస్తులు.

పాలేరు ఆర్సీ.09జనవరి(తరంగాలు).
కూసుమంచి పోలీస్ స్టేషన్ పరిదిలో గురువారం నాయకనగూడెం అండర్ పాస్ బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు మోటారు సైకిల్ పై వస్తు పోలీస్ వారిని చూసి పారిపోతుండగా అట్టి వ్యక్తుల లో ఇద్దరినీ 1) కందుల అనిల్ కుమార్ తండ్రి పేరు శ్రీ రాములు, వయస్సు 24 సంవత్సరాలు, మాల కులము, ప్రవేటు ఉద్యోగి, నివాసము నాయకనగూడెం కూసుమంచి మండలం, 2) షేక్ ఈసుబు తండ్రి పేరు జానీ, వయస్సు 26 సంవత్సరాలు, ముసిలిం కులము, ప్రైవేట్ ఎలెక్ట్రిసియన్. నాయకనగూడెం కూసుమంచి మండలం, అను వారిని పట్టుకొగా, ఒక వ్యక్తి పారిపోగా వారిని విచారించిన, కూసుమంచి సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు వారి వద్ద నుండి 100గ్రాముల గంజాయి ని మరియు ఒక మోటారు సైకిల్ , (2) మొబైల్ ఫోన్స్ ని స్వాధీనము చేసుకోనైనని. పోలీస్ విచారణలో పై ఇద్దరు మరో ఇద్దరితో 3) చిలకబత్తిని వెంకటేష్ మరియు 4) మండవ సాయి R/o అన్నారుగూడెం గ్రామము మోతే మండలం సూర్యపేట జిల్లా తో కలిసి గంజాయి వ్యాపారము చేస్తూ అక్రమ మార్గములో డబ్బు సంపాదిస్తున్నారని నేరం ఒప్పుకొనినారు. అట్టి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపనైనది. మిగతా ఇద్దరు నిదితులు అయిన చిలకబత్తిని వెంకటేష్ మరియు మండవ సాయి R/o అన్నారుగూడెం అను వారు పరారిలో ఉన్నారు ..

# సర్వర్ పాషా పార్థివాదేహానికి మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి నివాళి



చెన్నారావుపేట,జనవరి 9, తరంగాలు :
మండలంలోని ఝల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ పాషా గత కొద్ది రోజులుగా క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కెతీడి వీరారెడ్డి మృతుడి భౌతిక దేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారితో పాటు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్, నాయకులు అంబాల రవి,యాకుబ్ పాషా,రవీందర్,సురేష్,బస రవి,జక్క వెంకన్న,మెండె విజేందర్,జక్క రవి,అంబాల రంజిత్ కూమార్,మహ్మద్ ఆసిఫ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ మోడల్ స్కూల్ కు వంటసామాగ్గి వితరణ

**-కీ.శే.తొగరు విజయ-గోవర్ధన్ రెడ్డి జ్ఞాపకార్ధంగా వంటసామాగ్రి అందజేసిన తొగరు చెన్నారెడ్డి**





చెన్నారావుపేట,జనవరి 09, తరంగాలు:
చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌కి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు క్రీస్తుశేషులు తొగరు విజయ గోవర్ధన్ రెడ్డి జ్ఞాపకార్ధంగా మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ తొగరు చెన్నా రెడ్డి వంటసామాగ్గి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి అమ్మానాన్నల అడుగుజాడల్లో నడుస్తూ మరెన్నో సేవలు అందించాలని పేద పిల్లలకి, పేద ప్రజలకు సేవకుడిగా ఉంటానని అన్నారు.మోడల్ స్కూల్ కి కిచెన్ సామాగ్రి( గ్యాస్ స్టవ్ మరియు మిక్సీ) అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ మెట్పల్లి జ్యోతి, కే.స్రవంతి, ఏఎన్ఎం రోజా, స్థానిక కాంగ్రెస్ నాయకులు బుర్రి మోహన్, వంగపండ్ల చిన్న రాజు,మండల భాస్కర్, మేడి సుధాకర్, మిల్కూరి అశోక్ రెడ్డి, మల్లాడి వీరారెడ్డి, భేతి రజాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి





**-రాష్ట్రవ్యవసాయ,మార్కెటింగ్,సహకార, చేనేత,జౌళి మంత్రి తుమ్మల**

**-తొలి ఏడాది 11 వేలకు పైగా ఉపాధ్యాయుల భర్తీ**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
ఖమ్మం జిల్లా ఖమ్మం టేకులపల్లి డైట్ కళాశాల ద్వారా నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేసి సమాజానికి అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి,ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఏడవ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ,అదనపు సదుపాయాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ....70 సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో విద్యను అభివృద్ధి చేయలేక పోయామని అన్నారు.సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైందని,దీనివల్ల అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని మంత్రి తెలిపారు.జీవితంలో ఎదిగి ఒక స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి ఏదో ఒక దశలో ఒక ఉపాధ్యాయుడు మార్గం చూపే ఉంటారని మంత్రి అన్నారు. మనం ప్రస్తుతం మంత్రులుగా, ఉన్నతాధికారులుగా ఉండటానికి మన గురువులు మూలమని అన్నారు.ప్రస్తుత డైట్ కళాశాలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప టీచర్లుగా తయారు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.నైపుణ్యత ఉన్న ఉపాధ్యాయుల కొరత ఉండటం వల్ల విద్యా ప్రాముఖ్యత, ప్రమాణాలు తగ్గుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో పిల్లలకు పూర్తి పరిజ్ఞానంతో సంపూర్ణ విద్య అందించేలా డైట్ కళాశాల నుంచి ఉపాధ్యాయులు బయటకు రావాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 11 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేశామని,ప్రతి సంవత్సరం ఖాళీ అవుతున్న టీచర్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తి చేస్తామని అన్నారు.డైట్ కళాశాల కాంపౌండ్ గ్రీనరీ తో పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా తయారు చేయాలని అన్నారు.డైట్ కళాశాలలో ఎటువంటి మొక్కలు నాటాలో ప్రిన్సిపాల్,సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని విద్యార్థుల సహకారంతో గ్రీనరీ పెంచాలని అన్నారు.ప్రజాప్రతినిధులు,ఉద్యోగులు ప్రజల శ్రేయస్సు కొరకు సమన్వయంతో పని చేయాలని అన్నారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ...ప్రస్తుత యువతలో ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆసక్తి వ్యక్తం చేసే వారి సంఖ్య తగ్గుతుందని,ఖమ్మం డైట్ కళాశాల నుంచి అద్భుతమైన ఉపాధ్యాయులు తయారు అయ్యారని తెలిపారు.ఉపాధ్యాయ వృత్తిని ప్రోత్సహించాలంటే నాణ్యమైన ఉపాధ్యాయులను తయారు చేయాల్సిన అవసరం ఉంటుందని,ఇందులో భాగంగా డైట్ కళాశాల పరిపాలన భవన ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా మంచి పరిణామం అని అన్నారు.ఖమ్మం డైట్ కళాశాల వద్ద ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అనేక వసతులు ఉంటాయని,వీటిని ఉపయోగించుకోవాలని,డైట్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని,ఇక్కడ మౌలిక వసతులను వీలైనంత త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని,డైట్ కళాశాల నుంచి సమాజానికి నాణ్యమైన ఉపాధ్యాయులు బయటికి రావాలని,భవిష్యత్తు తరాల పిల్లలను ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సత్యనారాయణ, డి.ఈ.ఓ. సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, కార్పొరేటర్లు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ రాజకీయాలు లేకుండా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి



శేరిలింగంపల్లి జనవరి 9, తరంగాలు:
నూతనంగా ఎన్నుకోబడిన డివిజన్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ని కలిసి డివిజన్ అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. డివిజన్ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా పార్టీ పటిష్టత,డివిజన్ సమస్యలపై దృష్టి సాధించి గ్రూప్ రాజకీయాలు లేకుండా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ కోరారు. భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం, రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా,సంస్థగతంగా పార్టీ తీసుకున్న నిర్ణయాలలో భాగంగా నియోజకవర్గంలో డివిజన్ల వారిగా కొత్తవారికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పాటిష్టత దృష్టిలో పెట్టుకొని పార్టీ కొత్త వారిని అధ్యక్షులుగా నియమించింది. గురువారం శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ఆల్విన్ కాలనీ,పాపిరెడ్డి నగర్,మియాపూర్,లింగంపల్లి, గచ్చిబౌలి,వివేకానంద నగర్,హఫీజ్పేట్ ,చందానగర్ డివిజన్లకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు మరియు పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో కొత్తవారిని డివిజన్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది.అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పార్టీకి విధేయుడుగా ఉంటూ డివిజన్ సమస్యలపై దృష్టి సాధించి పేద ప్రజలకు సేవ చేయిస్తూ సంస్థాగతంగా పార్టీని కూడా ముందుకు తీసుకెళ్లాలని రవి కుమార్ యాదవ్ సూచిస్తూ గ్రూపు రాజకీయాలకు లేకుండా అందరితో కలగొలుపుగా ఉంటూ ముందుకు సాగాలని ఆలయాపన చేస్తూ పార్టీకి చెడు పేరు తీసుకొచ్చేవారు ముందుకు రావద్దని సూచించారు. మిగతా డివిజన్ అధ్యక్షుల పేర్లు అతి త్వరలో తెలియజేస్తామని తెలిపారు.కొత్తగా నియమింపబడ్డ డివిజన్ అధ్యక్షులు మియాపూర్ డివిజన్ – ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ,హఫీజ్పేట్ జితేందర్– ఆల్విన్ కాలనీ– ఎత్తరి రమేష్– వివేకానంద నగర్ డివిజన్– డాక్టర్ వంశీ రెడ్డి– పాపి రెడ్డి నగర్– బాలు యాదవ్– లింగంపల్లి– కిషోర్ ముదిరాజ్– గచ్చిబౌలి– శివ సింగ్– చందానగర్ – శ్రీనివాస్ రెడ్డి గా నియమింపబడ్డారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం



శేరిలింగంపల్లి జనవరి 9, తరంగాలు:
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల హుడా కాలనీ లో రూ.43.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీ సీ రోడ్ల నిర్మాణం పనులకు గురువారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గమాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గారు చెప్పడం జరిగినది.అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు , మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజినెస్

## వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్..

### త్వరలోనే మరో మూడు ఫీచర్లు అందుబాటులోకి..!



మెటా యాజమాన్యంలో వాట్సాప్‌కు ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున యూజర్లు ఉన్నారు. ఈ క్రమంలో ఎప్పటికప్పుడు యూజర్లను ఆకట్టుకునేందుకు కంపెనీ కొత్త కొత్త ఫీచర్లను పరిచయం చేస్తూ వస్తున్నది. గతేడాది ఏఐ సాంకేతికను జోడించి వాట్సాప్ రూపురేఖలనే మార్చేసింది. తాజాగా నూతన సంవత్సరంలో మరో మూడు ఫీచర్స్‌ను యూజర్లకు అందుబాటులోకి తీసుకురాబోతున్నది. మెటా ఏఐ ఫీచర్స్‌ను వాట్సాప్ సిద్ధం చేస్తున్నది. దీంతో వినియోగదారులకు మరింత సౌకర్యవంతంగా ఉండనున్నది

**వాట్సాప్‌లో రాబోయే ఫీచర్లు ఇవే..**

మెటా ఏఐ షార్ట్‌కట్ : మెటా ఏఐ చాట్‌బాట్‌లో ఇన్‌స్టంట్ యాక్సెస్ కోసం షార్ట్‌కట్ బటన్‌పై వాట్సాప్ పని చేస్తుంది. ఈ బటన్ సహాయంతో యూజర్లు మెటా ఏఐని ఉపయోగించి వారి సమస్యలను సులభంగానే పరిష్కరించుకోవచ్చు. అవసరమైన సలహాలను సైతం పొందేందుకు వీలుంటుంది. ఈ బటన్ ప్రస్తుతం చాట్‌ల ట్యాబ్‌లో అందుబాటులో ఉంటుంది. ఇది విజిబిలిటీని పెంచడంతో పాటు యూజర్లు సులభంగా యాక్సెస్ చేయొచ్చు. ప్రస్తుతం ఈ ఫీచర్ ఐఓఎస్‌లో టెస్టింగ్ దశలో ఉంది. త్వరలోనే మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## నష్టాల్లోనే దేశీయ స్టాక్ మార్కెట్లు..
## 528 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో మిశ్రమ ఫలితాలతో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, కార్పొరేట్ కంపెనీలు త్రైమాసిక ఫలితాల ప్రకటనల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 78,206.21 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటిక సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 78,206.21 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 77,542.92 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరకు స్వల్పంగా కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 528.28 పాయింట్లు పతనమై.. 77,620.21 వద్ద ముగిసింది.నిఫ్టీ 162.45 పాయింట్లు తగ్గి 23,526.50 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో దాదాపు 1,175 లాభపడగా.. మరో 2,610 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ, టాటా స్టీల్, కోల్ ఇండియా, బీపీసీఎల్ నష్టపోయాయి. హెచ్‌యూఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, బజాజ్ ఆటో లాభపడ్డాయి.



ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్ని సూచీలు.. ఐటీ, మెటల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, పవర్, రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు తగ్గుముఖం పట్టాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.86 వద్ద ఉన్నది.

## 118 కిలో మీటర్ల రేంజ్‌తో మార్కెట్‌లో నయా ఈవీ లాంచ్.. ప్రత్యేకతలు తెలిస్తే షాక్

భారతీయ ఎలక్ట్రిక్ టూ వీలర్ స్టార్టప్ జితేంద్రా ఈవీ తన కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను యూనిక్ పేరుతో మార్కెట్‌లో విడుదల చేసింది. రూ.1.24 లక్షల ప్రారంభ ధరతో రిలీజ్ చేసిన ఈ స్కూటర్ డెలివరీలు జనవరి 15, 2025 నుంచి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. అలాగే జితేంద్రా కంపెనీ మరో రెండు రకాల ఎలక్ట్రిక్ స్కూటర్ యూనిక్ లైట్, యూనిక్ ప్రోలను కూడా మార్కెట్‌లో లాంచ్ చేయాలని యోచిస్తుంది. జితేంద్రా యూనిక్ ఈవీ విషయానికి వస్తే 3.8 కేడబ్ల్యూ ఎల్ఎంఎఫ్‌పీ రిమూవబుల్ బ్యాటరీతో ఈ స్కూటర్‌ను లాంచ్ చేశారు. ఈ స్కూటర్‌ను ఒక్కసారి చార్జ్ చేస్తే 118 కిమీల పరిధిని



అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. యునిక్ ఈవీ స్కూటర్ స్పిన్ స్విచ్ రైడింగ్ మోడ్లతో మొదటి హైపర్ గేర్ పవర్ ట్రైన్‌తో వస్తుందని పేర్కొంటున్నారు. జితేంద్రా ఈవీ యూనిక్ గరిష్ఠంగా 75 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని వివరిస్తున్నారు. యూనిక్ ఈవీలో డ్యూయల్ డిస్క్ బ్రేక్లు, అల్లాయ్ వీల్స్‌తో కూడిన 12 అంగుళాల ట్యూబ్ లెస్ టైర్లు, రైడర్ భద్రత కోసం సైడ్ స్టాండ్ సెన్సార్లతో వస్తుంది. కీలెస్ ఎంట్రీ, యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్, అధునాతన డిస్ ప్లేలతో కూడిన స్మార్ట్ డిజిటల్ ఎల్ఈడీ క్లస్టర్ వంటి ఫీచర్లతో వస్తుంది. క్రోమ్ ఏఆర్‌సీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌లు, రేడియంట్ హెక్స్ ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్స్, ఈగల్ విజన్ బ్లింకర్లు కూడా ఆకట్టుకుంటాయి. ముఖ్యంగా ఈ ఈవీ స్కూటర్ మెరుగైన రైడింగ్ అనుభవం కోసం స్మార్ట్ కనెక్టివిటీ, సహజమైన నియంత్రణలను అందించే జెనీ అప్లికేషన్ కనెక్టివిటీతో బ్లూటూత్ కనెక్టెడ్ బ్యాటరీతో వస్తుంది.

## అన్ని ఫార్మాట్లలో బుమ్రానే బెస్ట్

### ఆసీస్ మాజీ కెప్టెన్ క్లార్క్ ప్రశంసలు


బోర్డర్– గావస్కర్ ట్రోఫీని భారత్ చేజార్చుకున్నప్పటికీ, టీమ్?ఇండియా పేసర్ జస్ప్రీత్? బుమ్రా అద్భుత సూపర్ పెర్ఫామెన్స్?తో ఆకట్టుకున్నాడు. ఈ సిరీస్?లో మొత్తం 32 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన అతడిపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ఆసీస్ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ కూడా బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు. అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్ బుమ్రా అని కొనియాడాడు. బోర్డర్– గావస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత బుమ్రా పెర్ఫామెన్స్ గురించి తాను ఆలోచించానని క్లార్క్ తెలిపాడు. అన్ని ఫార్మాట్లలో బుమ్రానే అత్యుత్తమ బౌలర్ అని అభిప్రాయపడ్డాడు. "చాలా మంది గొప్ప ఫాస్ట్ బౌలర్లు నాకు తెలుసు. గ్లెన్ మెక్‌గ్రాత్, ఆంబ్రోస్ లాంటి వారు ఉన్నా, వారు టీ20 ఫార్మాట్లో ఆడలేదు. అందుకే నేను బుమ్రా పేరు చెబుతున్నాను. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎలాంటి ఫార్మాటైనా బుమ్రా అదరగొడతాడు. అదే అతడిని గొప్ప బౌలర్‌గా మార్చింది. బుమ్రా జట్టులో ఉంటే సిడ్నీ టెస్టు భారత్ గెలుస్తుందని నేను అనుకున్నాను. టీమ్‌ఇండియాలోని ఇతర బౌలర్ల కంటే బుమ్రా చాలా మెరుగ్గా ఉన్నాడు." అని క్లార్క్ బుమ్రా ప్రశంసలతో



ముంచెత్తాడు. బుమ్రాపై ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ సైతం ప్రశంసలు కురిపించాడు. బోర్డర్– గావస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో గాయం కారణంగా బుమ్రా మైదానంలోకి దిగలేదు. ఒకవేళ అతడు బౌలింగ్ చేసి ఉంటే పరిస్థితి ఇంకోలా ఉండేదని ఫించ్ అభిప్రాయపడ్డాడు. 'సిడ్నీ టెస్టు చివరి ఇన్నింగ్స్ లో బుమ్రా బౌలింగ్ చేసి ఉంటే ఆస్ట్రేలియా పరిస్థితి ఎలా ఉండేది? ఆసీస్ గెలిచింది కానీ, పరిస్థితి అనుకున్నదానికంటే క్లిష్టంగా మారేది" అని ఫించ్ పేర్కొన్నాడు.బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో భారత పేసర్ 5 టెస్టుల్లో 32 వికెట్లు తీశాడు. దీంతో అతడిని 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. అలాగే రెండు టెస్టులకు టీమ్?కు సారథ్యం వహించిన బుమ్రా ఒక గెలుపును జట్టుకు అందించాడు. ఈ క్రమంలో బుమ్రా బౌలింగ్?తో పాటు కెప్టెన్సీపై కూడా పలువురు ప్రశంసలు కురిపించారు. కాగా, బోర్డర్– గావస్కర్ ట్రోఫీని 1–3 తేడాతో భారత్ చేజార్చుకుంది.

## శ్రీలంక పర్యటనకు ఆస్ట్రేలియా జట్టు.. కెప్టెన్‌గా స్టీవ్ స్మిత్

శ్రీలంక పర్యటన కోసం ఆస్ట్రేలియా గురువారం జట్టును ప్రకటించింది. శ్రీలంక పర్యటనలో ఆస్ట్రేలియా రెండు టెస్టులు ఆడనున్నది. ఈ రెండు మ్యాచులు గాలే స్టేడియంలోనే జరుగనున్నాయి. లంకలోని పిచ్‌లను దృష్టిలోపెట్టుకొని క్రికెట్ ఆస్ట్రేలియా ముగ్గురు స్పెషలిస్ట్ స్పిన్నర్లకు అవకాశం కల్పించింది. ఆసిస్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌కు లంక సిరీస్‌కు విశ్రాంతినివ్వగా.. స్టీవ్ స్మిత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. దాదాపు 22 నెలల తర్వాత టెస్టుల్లో మళ్లీ కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు. చివరిసారిగా 2023 మార్చిలో ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా పని చేశాడు. భారత్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో మూడో టెస్ట్ తర్వాత ఉద్వాసనకు గురైన నాథన్





మెక్స్వీనికి మళ్లీ చోటు కల్పించింది. ఆస్ట్రేలియా ఇప్పటికే ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకుంది. జూన్ 11 నుంచి లార్డ్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగే ఫైనల్‌లో ఆస్ట్రేలియా తలపడనున్నది.

**శ్రీలంక పర్యటనకు ఆస్ట్రేలియా జట్టు**

స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కూపర్ కొన్నోలీ, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, శామ్ కాన్‌స్టాస్, మాట్ కుహ్నెమాన్, మార్నస్ లాబుస్‌చగ్నే, నాథన్ లియాన్, నాథన్ మెక్స్వీనీ, టాడ్ మర్ఫీ, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్.

# స్పోర్ట్స్

## ఇంగ్లండ్ సిరీస్ తో జట్టులోకి షమీ రీఎంట్రీ!

### వైద్య బృందం పర్యవేక్షణలో షమీ



టీమ్?ఇండియా అభిమానులకు గుడ్ న్యూస్. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు జరిగే ఇంగ్లండ్?తో వన్డే సిరీస్?కు టీమ్?ఇండియా పేసర్ మహ్మద్ షమీ అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది. 2023 నవంబరులో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ తర్వాత జట్టుకు దూరంగా షమీ ఇంగ్లండ్?తో సిరీస్?తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. కుడి మడమకు శస్త్రచికిత్స చేయించుకున్న షమీని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోందని సమాచారం. మడమ గాయం నయమైనా, మోకాలిలో స్వల్ప వాపు ఉండటం వల్లే బోర్డర్–గావస్కర్ ట్రోఫీకి అతడ్ని ఎంపిక చేయలేదట. షమీ పూర్తిగా గాయం నుంచి కోలుకుంటే ఇంగ్లండ్?తో జరిగే వన్డే సిరీస్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేసే జట్టులో అతడికి చోటు దక్కనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్?సీఏ) వైద్య బృందం నిశిత పరిశీలనలో షమీ ఉన్నాడు. షమీతో నిత్యం ఒక ఎన్?సీఏ ఫిజియో లేదా ట్రైనర్ ఉంటున్నారట. రాజ్?కోట్?లో జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆడినప్పుడు కూడా షమీతో ఫిజియో వెళ్లారట. ఇంగ్లండ్ తో జరిగే వన్డేలు, టీ20 సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎంపిక చేయడానికి జనవరి 12న బీసీసీఐ సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది. జనవరి 22– ఫిబ్రవరి 2 వరకు ఇంగ్లాండ్?తో భారత్ 5 టీ20లు ఆడనుంది. ఆ తర్వాత 3 వన్డేలు ఆడనుంది. టీమ్?ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ దాదాపు 417 రోజులుగా అంతర్జాతీయ క్రికెట్?కు దూరంగా ఉన్నాడు. చివరిగా వన్డే వరల్డ్?కప్ 2023లో ఆడాడు. మెగా టోర్నీలో చీలమండ గాయమవ్వడం వల్ల లండన్ వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత కోలుకొని ఫిట్ నెస్ సాధించి దేశవాళీ క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. నిజానికి బోర్డర్–గవాస్కర్ ట్రోఫీకి షమీని ఎంపిక చేయాలని సెలక్టర్లు భావించారు.




# బీటౌన్ హీరో శ్రీలీల డేటింగ్ ఫొటోలు వైరల్

శ్రీలీల ఈ పేరు తెలియని వారు ఉండరు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్ని నెలల క్రితం వరకు వరుస ఫ్లాప్స్ చూసి.. ఇక శ్రీలీల పని అయిపోయింది అనుకున్నారు అంతా. కానీ, ఇటీవలే రిలీజైన 'పుష్ప 2'లో ఆమె చేసిన 'కిస్సిక్' సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా విపరీతమైన క్రేజ్‌ని సొంతం చేసుకుంది. ఈ సాంగ్ తర్వాత ఆమెను అంతా శ్రీలీలకు బదులు 'కిస్సిక్ లీల' అని పిలుస్తున్నారు. ఇదిలా ఉంటే.. శ్రీలీలకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం నెట్టింట షేక్ చేసేస్తోంది. ఆమె ఓ బాలీవుడ్ హీరోతో డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది శ్రీలీల తాజాగా ముంబైలో దర్శనమిచ్చింది. అక్కడ ఓ రెస్టారెంట్‌లో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో కలిసి కనిపించింది. వీరిద్దరూ రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మీడియాకి ఫోజులు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు వీరిద్దరూ కలుసుకోవడంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీరు ఇప్పుడు ఎందుకు కలుసుకున్నారు..? ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారా..? అంటూ చర్చించుకుంటున్నారు. అయితే, మూవీ విషయమై ఆమె ముంబైకి వెళ్లినట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నారు. అక్కడ అనుకోకుండా ఇబ్రహీంని కలుసుకుందని చెబుతున్నారు. అంతకు మించి వారిద్దరి మధ్యా ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని అంటున్నారు. అదే సమయంలో ఇబ్రహీం ఖాన్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇబ్రహీం సినిమాలో శ్రీలీలను నటిగా ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ గురించి చర్చల్లో భాగంగానే ఇద్దరూ కలిసినట్లు టాక్ వినిపిస్తోంది. మరోవైపు శ్రీలీల ప్రస్తుతం నితిన్‌తో కలిసి రాబిన్ హుడ్, పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. వీటితోపాటు %=%75 ప్రాజెక్ట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



# ఆశక్తి రేకిస్తున్న అనూ ఇమ్మాన్యుయేల్ లుక్

మజ్ను సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది అనూ ఇమ్మాన్యుయేల్. తెలుగులో గోపీచంద్, అల్లు అర్జున్, పవన్ కల్యాణ్, రవితేజ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ యూనెటెడ్ స్టేట్స్ భామ పాపులర్ సినిమాటోగ్రఫర్ ఆండ్రీవ్ బాబు దర్శకత్వంలో సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి బూమరాంగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చీకట్లో ఉన్న ఓ ఇంటి ముందు డెడ్‌బాడీలు కనిపిస్తుండగా.. ఓ వ్యక్తి వాటి మధ్యలో నుంచి కుక్కను పట్టుకుని వస్తుండటం చూడొచ్చు. మరోవైపు అనూ ఇమ్మాన్యుయేల్ షాకింగ్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. మొత్తానికి ఈ సారి ఏదో సస్పెన్స్ స్టోరీతో పక్కా హిట్ కొట్టేందుకు రెడీ అవుతుందని అర్థమవుతోంది. ఈ చిత్రంతో ఆండ్రీవ్ బాబు దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఆండ్రీవ్ బాబు ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కూడా పనిచేస్తుండటం విశేషం. యూనిక్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీలో శివ కందుకూరి లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెన్నెల కిశోర్, వైవా హర్ష ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మై3 ఆర్ట్స్ బ్యానర్లపై లండన్ గణేశ్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఊట్ల నిర్మిస్తున్నారు. సితార ఫిలిమ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్ పనులు చూసుకోనుంది.రెండు స్టోరీ లైన్స్ ఆధారంగా కర్మ థీమ్‌తో సమాంతరంగా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. లండన్‌లోని అందమైన లొకేషన్లలో కొనసాగుతోంది. ఆండ్రీవ్ బాబు రామ్ నటించిన కందిరీగ, ఎందుకంటే ప్రేమంటే, సాయి దుర్గ తేజ్ నటించిన తేజ్ ఐ లవ్ యూ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేశాడు. గతేడాది రవితేజతో కలిసి నటించిన రావణాసుర, కార్తీతో నటించిన జపాన్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో తన ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది అనూ

# ఇప్పుడు గుర్తిస్తున్నారు

'సినిమాల్లో నటించే అవకాశం అందరికీ రాదు. అదొక గొప్ప అదృష్టం. ఉత్తమమైన కథల్ని ఎంపిక చేసుకుంటూ ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్రల్ని పోషించాలనుకుంటున్నా. ఏ పాత్ర చేసినా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నదే నా లక్ష్యం' అని చెప్పింది ఐశ్వర్య రాజేష్. ఆమె వెంకటేష్ సరసన కథానాయికగా నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం ఐశ్వర్యరాజేష్ పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'ఈ సినిమా నరేషన్ టైంలో నవ్వాపుకోలేపోయా. అంత గొప్పగా కామెడీ పండింది.ఈ సినిమాలో నేను భాగ్యం అనే ఇల్లాలి పాత్రలో కనిపిస్తా. భిన్న భావోద్వేగాలతో సాగే పాత్ర ఇది. ఏ కొంచెం బ్యాలెన్స్ తప్పినా పాత్ర ఔచిత్యం దెబ్బతింటుంది. అందుకే చాలా సెటిల్డ్ పర్‌ఫార్మెన్స్ కనబరిచేందుకు ప్రయత్నించా' అని చెప్పింది. వెంకటేష్ వంటి సీనియర్ నటుడితో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, 'భాగ్యం క్యారెక్టర్‌లో అదరగొడుతున్నావ్' అంటూ ఆయన ఎప్పుడూ ప్రోత్సహించేవారని ఐశ్వర్య రాజేష్ పేర్కొంది. సినిమాలోని 'గోదారి గట్టు..' పాట బాగా పాపులర్ అయిందని, గతంలో ఎయిర్‌పోర్ట్‌కి వెళితే తనను అంతగా గుర్తుపట్టేవారు కాదని, ఇప్పుడు మాత్రం కనిపిస్తే చాలు చుట్టూ చేరి ఫొటోలు తీసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేసింది. భాగ్యం వంటి పాత్ర గత ఐదారేళ్లుగా తెలుగు సినిమాలో రాలేదని, క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా 'సంక్రాంతికి వస్తున్నాం' అందరినీ ఆకట్టుకుంటుందని ఐశ్వర్య రాజేష్ చెప్పింది.





# సోషల్ మీడియాలో వేధింపులు

## -పోలీసులను ఆశ్రయించిన మరో నటి

సోషల్ మీడియా ద్వారా వేధింపులు పెరిగిపోతున్నాయి. సామాన్యులతోపాటు పలువురు సెలబ్రిటీలు కూడా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. మొన్నటికి మొన్న మలయాళీ బ్యూటీ హనీరోజ్.. సోషల్ మీడియా ద్వారా తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో నటికి కూడా అదే పరిస్థితి ఎదురైంది. కథానాయిక నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంది. ఈ విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియా ద్వారా తనను ఇబ్బందికి గురిచేస్తూ, వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాదు తనను చంపేస్తానంటూ బెదిరింపు కామెంట్స్ పెడుతున్నట్లు తెలిపింది. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. నటి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పాన్ ఇండియా చిత్రాల్లో మెరిసేందుకు సిద్ధమైంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో 'హరిహర వీరమల్లు', పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'రాజా సాబ్'లో నటిస్తోంది. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. ఇక ఈ రెండు చిత్రాలతోపాటు తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తోంది ఈ ఇస్మార్ట్ భామ.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**